ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము - సంఖ్య ౩౬

శ్రీరస్తు.

# ఆంధ్రకౌముది.

…ERSITY

ఇది

గణపవరపు వేంకటపతికవి

LIBRARY

సర్వలక్షణశిరోమణిలోని వ్యాకరణ సీసమాలిక.

[redacted]



పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము

కాకినాడ
ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ప్రకటితము.

1935

వెల 8 అణాలు.

కాకినాడ ముద్రాక్షరశాల.

T
415
V55 A

University of Hyderabad
LIBRARY
Acc. No. [redacted]
Dated 14.9.87
Hyderabad - 500 134.

# గ్రంథప్రశంస.

ఈగణపవరపు వేంకటపతికవి, నందవర బ్రాహ్మణశాఖకుఁ జేరినవాఁడు. వసిష్ఠగోత్రజుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు- ఈతని తండ్రి అప్పయార్యుఁడు, తల్లి మంగమ్మ. నివాసము గణపవరము. ఇది కాటేపలీముఖ్య మని వేంకటేశ్వర విజయవిలాసములో వ్రాసికొన్నాఁడు. ఏమండలములోనిదో- ఈతఁడు రచియించిన గ్రంథములు:—

సీ. శ్రీకరంబుగఁ బదిరెండవయేఁటఁ దారావళు ల్రచియించి ప్రౌఢిఁగన్న
మునిమునివిలాసంబు మొనయు నేఁట యమకశతకంబొనర్చి కౌశలముగన్న
యిరువదియవయేఁట శృంగారమంజరియు నుదాహరణఁ జేసి ఘనతగన్న
యిరువదేనగునేఁటఁ గృష్ణమల్లకథఁ జతుర్భద్రఁ జెప్పి సంతుష్టిగన్న
మఱియును బాలరామాయణ ద్విపదఁ బొసంగించి బహువిధ చాటుకవిత
నతిముదముగన్న నాదు జిహ్వాంచలంబు, తనివినొందదు కులదేవతావతంస
వేంకటేశ్వరచరణారవిందమహిమ, నవనవోన్మేషపేశవర్ణనలఁగాక.

సీ. అమరమునకుబదు[1]లభినవాంధ్రనిఘంటు కౌముది[2]కెనయాంధ్రకౌముదియును
గణయతిప్రాసలక్షణ సీసమాలిక[3] యాంధ్రప్రయోగరత్నాకరంబు
నిఖలరేఫఱకారనిర్ణయపద్ధతి[4] షట్ప్రత్యయముల ప్రస్తారసరణి[5]
తగునిర్వదాఱుఛందములకువచనంబు[6]సమధికాలంకారసారమనుమ
హాకృతులు సేయు మాపేర నీకెచెల్లుఁ, గాక పెఱకవులకు నెట్లు కలుగనేర్చు
నౌర నీశక్తి యెక్కడనైనఁ గలదె, గణపవర యప్పనార్యు వేంకట కవీంద్ర.

సర్వలక్షణశిరోమణి, ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము నిందుఁ జేరలేదు.

ఇందు మొదటిపద్యములోని వృత్తాంత మింతవఱకుఁ దెలియదు గాని రెండవదానిలో నుదాహరింపఁబడిన 1. వేంకటేశాంధ్ర మను నామాంతరము గలది సర్వలక్షణశిరోమణిలోని ద్వితీయోల్లాసము. రెండవది తృతీయోల్లాసము. 3 ది ప్రథమోల్లాసములోని యొక ప్రకరణము. 4 ది యైదవయుల్లాసము మొదటనున్నది. 5-6లు దీని నాల్గవయుల్లాసములోని భాగములు. ఇదిగాక, కవితాలక్షణము, నాయికానాయకలక్షణములు, కావ్యలక్షణము, రసప్రకరణము, కావ్యదోషప్రకరణము మున్నగునవియు నేకప్రకరణము లీయుల్లాసములలో నిమిడియు

న్నవి. రెండవపద్యమున నంకములచే నిరూపింపఁబడినవి యాఱును నామమాత్రా వశిష్టము లని కవులచరిత్రయు, ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసపీఠికయుఁజె ప్పుచున్నవి. ఇందలి యింకొకపద్యమునుబట్టి యీకవి వసంతతిలకభాణమును దె నిఁగించినట్లు కనఁబడుచున్నవి. మొదటిపద్యమున నుదాహరింపఁబడిన తారావళు లెన్ని గలవో కాని యిందు రేఫఱకారనిర్ణయమును దారావళిగాఁ జెప్పెదనని కవి ప్రతినచేసినట్లు కన్పట్టుచున్నది. ఇట్లు బహువిషయములను దెల్పు బహుగ్రంథ ములు రచియించిన యీతనికృతులలోఁ గొన్ని పోయిన వేమో గాని సర్వలక్ష ణశిరోమణి బహువిధముల లోకమున కుపకరించు గ్రంథమని మాత్రము వచింప వచ్చును.

కవికాలమును, గవులచరిత్రమును ప్రబంధరాజవేంకటేశ్వరవిలాసపీఠిక యును సరిగ నిర్ధారణచేయలేదు. ఇతఁడు ప్రబంధరాజవేంకటేశ్వర విలాసములో విన్నకోట పెద్దనార్యాదుల కావ్యాలంకార చూడామణ్యాదులను బేర్కొనుచు "సర్వలక్షణ సారసంగ్రహ, సరస్వతీవిలాస, సాత్యచింతామణి... ...లక్షణం బులకు లక్ష్యంబును" అని వ్రాసికొనియెను. ఇందుఁ బేర్కొనఁబడిన సర్వలక్షణ సారసంగ్రహము చిత్రకవి పెద్దనార్యుఁడు రచియించినదే కాని కూచిమంచి తిమ్మకవిది కాదని తలఁపవచ్చును. ఏమనఁగా- కవి తన గ్రంథముల యవతారికల యందే కాక యీసర్వలక్షణశిరోమణి యుల్లాసముల తుది గద్యములయందుఁ గూడ ..."కర్ణాటతుండీరచోళపాండ్యమండల ప్రముఖాఖిల మండలాఖండల దత్త మత్తసింధుర ...రత్నాంబరాదివస్తు ...నిఖిలశుభలక్షణ లక్షణకవి వేంకటపతికవి" యని వ్రాసికొన్న దానింబట్టిచూడఁగాఁ బాండ్యమండల ప్రభువులలోనాంధ్రకవుల నాదరించుటచేఁ బ్రశస్తికెక్కిన—"మండలేశ, పాండ్యమండలేశ, పాండ్యభూవిభు" మొదలుగాఁ గల విశేషణములచే వ్యవహరింపఁబడినవాఁడు విజయరంగచొక్క నాథఁభూపాలుఁడే యని పెక్కండ్రు దాక్షిణాత్యకవుల వ్రాఁతలవలనవిశ్వసింపఁదగి యుండుటచే నీకవి యతనికాలమందే, యనఁగా క్రీ. శ. 18 శతాబ్దము మొదట నుండినవాఁడై కూచిమంచి తిమ్మకవికి సమకాలికుఁడై యుండునని తోఁచును.

ఈగ్రంథములు నందందు "ప్రబంధరాజవేంకటేశ్వరవిలాసములో సరి చూచునది" యని యుండుటచేతను ఆగ్రంథము నవతారికలో నీగ్రంథములోని వేఱువేఱుభాగములు వేఱువేఱు కృతులుగాఁ బేర్కొనఁబడియుండుటచేతను నేది ముందురచియించెనో నిశ్చయించుట కవకాశము లేదు గాని కవితాలక్షణము వేం

కటేశాంధ్రము (ఆంధ్రనిఘంటువు) ఆంధ్రకౌముది, నిఖిలరేఫఱకారనిర్ణయము, షడ్వింశతిచ్ఛందోలక్షణము మొదలుగాఁ గల లక్షణములను ముందుగా రచియించి వానికి లక్ష్యముగాఁ బ్రబంధరాజవేంకటేశ్వరవిలాసమును రచియించి యందుఁ దాను బూర్వము రచియించిన యాయాలక్షణములను వేఱువేఱు కృతులుగాఁ జేస్కొని తరువాత మఱికొన్నిలక్షణములనుగూడఁ జేర్చి యాపూర్వోక్తలక్షణము లన్నింటికిఁ గలిపి సర్వలక్షణశిరోమణి యను పేరుపెట్టి యుండు నని యూహింపఁ దగియున్నది.

గీ. వేంకటేశాంకితమ్ముగ వేంకటపతి, రచిత సర్వలక్షణశిరోరత్నకృతిని
యూషిగఁ దలిర్చు నాంధ్రద్విరూపకోశ,మనవెలయు దశమోల్లాసమసమలీల.

అను పద్యముఁబట్టి యిది పది యుల్లాసములకుఁ దక్కువకాని గ్రంథ మని యాంధ్రద్విరూపకోశముతోఁ పాటు మిగిలిన గ్రంథములుగూడ మిగిలిన యుల్లాసములలో నిమిడియుండు ననియుఁ దెలియుచున్నది.

ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసమును ముద్రించిన యముద్రితగ్రంథచింతామణి పత్రికాధికారులకును లక్షణశిరోమణి తెలియరాలేదు, కావుననే "యిక్కవి కృతులలో నొక్క వేంకటేశ్వరనిఘంటువు తప్పఁ దక్కిన గ్రంథములు నామమాత్రావశిష్టములై యున్నవి." అని చెప్పియున్నారు. ప్రబంధరాజము నెఱింగిన కవులచరిత్రమును లక్షణశిరోమణి నెఱుఁగదు. కావుననే "రెండు మూఁడు కృతులు దక్క శేషించిన వన్నియు నామమాత్రావశిష్టము లయినవి" అని వ్రాసెను.

ఇంకను వేంకటపతికవింగూర్చి తెలిసికొనఁ బరిషత్పత్రిక 4 వ సంపుటములలోఁ జూచునది. పైవిషయమును దానికి సంగ్రహమే.

ఇది వేయిచరణములుగల సీసమాలిక. సర్వలక్షణశిరోమణి పూర్తిగఁ బరిషత్కార్యాలయమున లేదు. అందుఁ గౌముదిగల తాళపత్రసంపుటములు రెండున్నవి. అందొకటి యసంపూర్ణము, రెండవది పూర్ణమే గాని వ్రాఁతతప్పులు మెండు. ఈ రెంటినిబట్టి, వ్రాయించి దీనిని బ్రకటింపవలయు నని వెనుక పరిషత్కార్యాలయము చెన్నపురిలో నున్నపుడే సభ్యులు తలంచిరి. మాతృకనుండి నేనే యొక్కప్రతికను వ్రాసితిని. దానిని కొ. వేం. లక్ష్మణరావుపంతులుగారు నితరులును, సంస్కరించుటకు-దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారి కిచ్చియుండిరి. దానిని వారు సంస్కరింపకుండఁగనే కీర్తిశేషులైరి. వారియొద్దినుండి వ్రాఁతపుస్తకము మరలదొరకినదికాదు. అంతటితో నాయుద్యమ మప్పుడు తగ్గినది. అప్పు డప్పుడు శ్రీయుత గునుపాటి

యేనాదిరెడ్డిగారు మున్నగువారు తలంపుఁకుఁ దెచ్చుచుండుటచే నిటీవల దీనికి మరలనొక పుత్రికను వ్రాసితిని. దానిని శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు కార్యాలయ నిర్వాహకులు బ్ర॥ శ్రీ చర్ల నారాయణశాస్త్రిగారు పరిష్కరించిరి. అదియే యిది.

దీనివిశేషము లిదియే చెప్పుకొనునుగాన నీ చిన్నిపొత్తమునకు విశేషించి విమర్శనము వ్రాయలేను.

ఈసంపూర్ణతాళపత్రపుస్తకము పరిషత్పుస్తకభాండాగారములో 16 వ సంఖ్యగలది. చివర-"౮౦౦ గ్రంథము. సిద్ధార్థినామసంవత్సరము ఆవణినెల ౧౫ తేది రాచవేల్పు కృష్ణమరాజు స్వహస్తలిఖిత"మని కలదు. ఇది పుదుకోటలో సంపాదింపఁబడినది. ఈ సంపుటములో దీనితోపాటు శబ్దమంజరి, ఆంధ్రనామసంగ్రహము, అకారాదిదేశి తెనుఁగునిఘంటువు, వేంకటేశాంధ్రము, ఆంధ్రశబ్దచింతామణి యుం గలవు.

క్రొత్తపల్లి సూర్యరావు.

## విషయసూచిక.


| | పుట. |
|---|---|
| తద్భవములు, తత్సమములు | ౧ |
| దేశ్యములు ... | ౨ |
| అచ్చ తెనుఁగు ... | ౨ |
| గ్రామ్యోక్తులు ... | ౩ |
| సంస్కృతసంజ్ఞాప్రకరణము | ౩ |
| ద్విత్వవిధానము ... | ౫ |
| జశ్త్వవిధానము ... | ౫ |
| అజంతములు ... | ౫ |
| హలంతములు ... | ౯ |
| దేశ్యములయుఁ దెనుఁగులయు వచన రూపములు ... | ౯ |
| ద్వితీయావిభక్తులు ... | ౧౧ |
| తృతీయాములు ... | ౧౨ |
| అచేతనసప్తమికిద్వితీయతృతీయలు | ౧౩ |
| అవ్యయములు ... | ౧౫ |
| స్త్రీప్రత్యయకారకములు | ౧౫ |
| తెనుఁగొక యక్షరముపై సంస్కృత సమాసములు ... | ౧౮ |
| తెనుఁగు సమాసములు | ౧౯ |
| సంబంధషష్ఠి ... | ౧౯ |
| సప్తవిధకర్మధారయములు | ౧౯ |
| విశిష్టాన్వయము ... | ౨౦ |
| తద్ధితములు ... | ౨౨ |
| తిజంతధాతుదశలకారములు | ౨౩ |
| సముచ్చయపద బహువచన క్రియాజాత్యేకవచనములు | ౨౫ |
| ఆచారార్థకస్వప్రత్యయములు | ౨౫ |
| స్వార్థహేత్వర్థముల ణిజర్థములు | ౨౫ |
| పూర్వప్రయోగములు | ౨౮ |
| శవర్ణయుతపదములు ... | ౩౧ |
| సకారయుతపదములు ... | ౩౨ |
| బండిఱాలతోడిపదములు | ౩౨ |
| కవర్గద్వితీయఖకారములు | ౩౨ |
| కవర్గచతుర్థఘకారములు | ౩౩ |
| వర్గద్వితీయథకారములు | ౩౩ |
| వర్గచతుర్థధకారములు | ౩౩-౩౪ |
| వకారద్విత్వాంధ్రపదములు | ౩౫ |
| కియ్యవళ్ళుగలపదములు | ౩౫ |
| మకారహకారసంకలితపదములు | ౩౫ |
| క్రారాన్వడిగలపదములు | ౩౫ |
| ఋకారయుతపదములు | ౩౫ |
| త్రిశూలబంధపంచచామరము. | ౩౬ |

శ్రీరామ.

# ఆంధ్రకౌముది.

---

క. శ్రీభామానర్మోక్తిక, మాధవనిజమందహాసధామధగ శ్రీ
శోభితశుభతత్త్వచయం, భాభోగవిలాస వేంకటాచలవాసా.

వ. అవధరింపుము.

## సీసమాలిక.

శ్రీకరమ్ముగను సంస్కృతమునకును బ్రాకృతమునకుఁ గలలక్షణములు చెప్పి
తెనుఁగున నావిధమ్మున లక్షణము చేయ రాకున్నె యదియు నేరంబు గాదు
తొల్లిటిసుకవుల కెల్లను నను ధన్యుఁ గావించుటలఁ బింతె కాని యనుచుఁ
సుకవిజనాజ్ఞానఘోరాంధతమసముఁ బోఁగొట్టఁగల్గు కౌముదివిధాన
నిల మున్ను దెలుఁగున నెవ్వారలును గని యాంధ్రకౌముది యనునట్టికృతిని
సీసమాలిక గాఁగఁ జేసితి నిపు డున్నకవులకు రానున్నకవుల కెల్ల
నుపకారముగ నిది యెపుడు నాచంద్రతారార్కమై కౌముది యటుల వెలయుఁ
గన నిందు సంజ్ఞాప్రకరణము మొదలుగఁ దత్త్రప్రకరణముల్ దనరు వరుసఁ
దత్రిలింగపదంబు తద్భవం బగుటచేఁ దెలుఁగనఁ దగ నట్టితెలుఁగు ప్రాకృ
తాభిధానముగాన నాలక్షణమ్ములు తొలుతఁ గవుల కెల్లఁ దెలియవలయుఁ
దత్సమం బనఁగను దద్భవంబును నాఁగ దేశ్య మనఁగ నచ్చతెనుఁ గనంగ
గ్రామ్యంబు నాఁగను గలవైదు తెలుఁగులు వానిని వివరింతు వరుసతోడ
నది యెట్టు లన వినుఁ డజ్ఞాతుఁడు గురుండు గురువు వనమ్మును దరువన నిఁకఁ
దద్భవంబులు పొల్చు ధర్మంబు దరమంబు ద్రుహిణుండు దుగిణుండు ద్రోహి దోగి
శిఖ సిక లక్ష్మి లచ్చి లఘువు లగువు సముద్రము సంద్రము ముగ్ధ ముగుద
ముఖము మొకము ధనము దనము ఖని గని గర్వమ్ము గరువము ఘనము గనము
రోషము రోసము రుద్రాక్షమగు రుదురాక దాక్షిణ్యము దాకిరమ్ము
మర్యాద మరియాద కార్యంబు కర్జంబు స్మరుఁడు మరుఁడు నృకేసరి నెఱసరి
కావ్యంబు కబ్బము గంధంబు గందము యక్షులు జక్కులు యశ మసంబు
దీర్ఘిక డిగ్గియ యర్ఘ్య మగ్గువ శుద్ధి సుద్దగు శుక్రుండు సుక్కురుండు [కొమరుఁడు
హర్ష మానరుసంబు యముఁడు జముఁడు చంద్రముఁడు చందురుఁడు కుమారుఁడు
భాషయు బాసయా దోషము దోసము చక్రము జక్కవ సంధ్య సంజ

స్నిగ్ధంబు నిద్దంబు శ్రీ సిరి మతి మది భగ్నంబు బన్నంబు బ్రహ్మ బొమ్మ
ఆజ్ఞప్తి యానతి యజ్ఞంబు జన్నంబు విష్ణుండు వెన్నుండు విద్య విద్దె
వైరము వేరము భారము బారము స్నానంబు తానంబు ధార దార
ద్యూతము జూదము స్థూలము తోరము సంభము కంబము ధాత తాత
భేదంబు బిద్దంబు భిక్షము బికిరము కుబ్జుండు గుజ్జగుఁ గులము కొలము
ఆత్మ యాతుమగుఁ బుణ్యంబు పున్నెంబు యత్నము జతనమ్ము రత్నము రతనము
గర్గ దగ్గి ద్వయము దోయి దిశ దెసయా వీర్యంబు బీరంబు పృథివి పుడమి
శయ్య సెజ్జగు బ్రహ్మచారి బొమ్మాచారి మాఘి మాడి యగుఁ జంద్రుఁడు చందు
ఢాలు డాల్ ఫాలము వాలు ఫలము పాల శల్యుఁడు సెల్లుండు సంఖ్య సంక
గుణము గొనమ్ము దక్షిణము గక్కినము కంఠమ్ము కంటము ధక్క డక్క విధము
వితము వేకంతము వెంచ ఋక్షము రిక్క విధి విది వీథులు వీదు లనఁగ
దేశ్యము లగు నింక తెంకరి పొత్తిక కఱద లదరులు చక్కటి రపాలు
మక్కువ మెరకువ పొక్కుడు రవణాలు కడిఁది యేడ్తెఱ గొండ్లి కడఁక క్రేడి
కడవన ట్రక్కిలి వెడ మొగి మొనకంబు పొలపంబు మఱకువ పొరి బిడారు
తివురుట వెస క్రేణి తెంకువ పూఁ పొగి పిచోఁపు నవి లలి విన్నఁదనము
పుచ్చడీర విలాతి రొచ్చెల పుయిగోట వదరులు మలఁత మొల్లిదము తెన్న
క్రచ్చఱ మర ప్రబ్బ యచ్చిక యనలారు సూడిద కడిపాయ బోదు లులివు
వేసవేలాకి నెవ్వి గొచ్చె మెదకేసు గొల్లెన యుంగద యొల్లి విసివి
మోహరిసాహరి యుప్పఁబట్టియ యుఱిముఱి క్రన్నన యాల మలఁతి
యాబిత నిరుడు సయ్యాటంబు నెమ్మోము బమ్మెర కెలాటకమ్ము కనుపు
క్రొన్నెల నత్తమ్మి క్రొన్నన వంగుడు క్రిక్కలు వాలాయ మక్కు వాఁక
తక్కటి యేఁకట యొక్కటి బ్రుంగుడు వఱువాత వండలి వంత వఱపు
లగ్గు పల్లియ వెండి యగ్గంబరిది జన్నపలుకులు చెచ్చెరఁ బాఱుఁడు కరి
సోబె మోడలదొంతి లేబర డెంకణా లుప్పవడం బర మోల మసలు
కరకరి సెవిరి కలువడం బన్నువ తెమ్మెర రజ్జలు దిమ్మనంగ
లిత్సను దేశ్యతద్భవములఁ గలయని తేటనుడుగు లచ్చతెనుఁ గవఁ దగు
నది యెట్టులన:—నింక నలరు పేరు కొలంకు నూనెనా నాముదంబానవాలు
బండి పసర మెద్దు మందు పశ్వ వృష్వ యూక లాకులు సాకు బాఁకు మేకు
గుజ్జు మేసిక మొండ కోట వెన్నెల కొల్ల గడి పులి నెల వలి మసఁగన నిఁక

గ్రామాలజాలు పురాణాలు దోషాలు శాస్త్రాలు వేదాలు సంబరాలు
గంతులు పొక్కులు గ్రద్దలు బొందలు గానాలు మొదలుగాఁ గల పదములు
వాసేవు పైర్లు రాగేసేవు నీవూను కూసుకుంటా గొంతి గద్దరాకు
పాడేవు కాలెత్తి యాడేవు వస్తాన సూసేవు దాని కంతాపనిరారె
నన్క్రియల్మొదలైన యవి గ్రామ్యములగు నిట్టి తెగడునెడ నగవులతాఁ దగు
సరవిగ దీనను సంజ్ఞాప్రకరణంబు వివరింతుఁ గలదంత కవులు వినుఁడి
అములు స్వరములు నచ్చు లనఁగ నొప్పుఁ గాదులు హల్వ్యంజనాఖ్యలఁ దగుఁ
రహి, అకారము కవర్గము హకారము విసర్గలు కంఠభవములై నలువుగాంచుఁ
గన, ఇకారము చవర్గము యకారశకారములు తాలుభవములై యలరుమిగుల
నిఁక, ఉత్వము పవర్గ మిఁవలు నోష్ఠభవములు దంతోష్ఠభవము వకార
మొగి ఋటురషములుతగుమూర్ధభవములై యగు ఌతులసలుదంత్యములనంగఁ
గన నేత్వమైత్వంబుఁ గంఠతాలవ్యంబు లోత్వమౌత్వంబు కంఠోష్ఠ్యము లగు
నరయంగ యరలవ లంతస్థ లనఁ బొల్చు శషసహలూష్మాఖ్యఁ జనును మఱి ఙ
ఞమణన లనునాసికములునౌ నిఁకలిఁక లివిజిహ్వామూలభవమనంగఁ
నలయుపధ్మానీయ మనఁ దగు నీరెంను తెలుఁగు పదములలోపలఁగలవిఁక
నవల నజంతహలంతసంధులన సంధులు ద్వివిధంబులై పెలయు నందు
ల నజంతసంధి యొట్లన వినుం డాది శబ్దాంతవర్ణంబు తదగ్రశబ్ద
(పూర్వ)వర్ణంబుతోఁ బొందుపందిన సంధి యగు దీని కింక లక్ష్యము లొనర్తు
నచ్చుపై నచ్చున్న నది యకారం బగు నెంతయమ్మా యింతి యిదియన మఱి
యాదంత మీదంత మూదంతముల మీఁద నచ్చున్ననుయకార మగునదిఏనుఁ
డానవాలాయిల్లు మానిసియొక్కరుం డిందూ యనుచు వేఁడె నిందన నిఁక
నవలనిదంతము (లయి)నట్టిక్రియలకుఁ దగు కిషష్టికి నుదంతంబులకును
బైనచ్చు గల్గినఁ బదయూవ మంతట నిత్యంబుగా వచ్చి నెగడుఁ గృతులఁ
గంటి కిపెల్లను ఘునున కిచ్చి రనంగ శి (ఖరిణి) కెంతసూర్పించి రనఁగఁ
దగిన తనకుదారధర్మపాలనలీల యనఁగఁ ద్రేతాగ్ను లేమయ్యె నాఁగ
నలయుదంతములకే యచ్చు పైనుండినఁ బదయూప మ్మొక్కచోఁ బరఁగునంద్రు
మునికిరుకుడిగె గంగనుకాసె చేష్టాప్పె మహిమొట్టి దెంతొరులహియనమఱి
యాపరయూవంబె యగు నిదంతములక్రొకడలఁ జేలిది చేలియిది యనంగ
నభలప్రబంధంబులందలిలక్ష్యము ల్వేర్వేఱ రాయకొన్ని విస్తరింతు

నెమ్మిచ్చు నాఁగను దమ్మంట్లు నాఁగను దివ్వెంత యనఁగ మదించె ననఁగ
వానిదవంధ్యజీవన మనంగ ననలజ్యోతుండ నన నిచ్చుచుండు ననఁగ
నంతం తనఁగఁబరమార్థందు రనఁ దామరసనేత్రలిండ్లన బ్రహ్మాతఁనన
శౌరిచ్చు భక్తి వేసారక యొంతధికం బైన గురువాజ్ఞ గదాఁగొన నన
మీ రిత్వ దఁద యొమ్మికను బాత్రిది యన నేయు మేయు మన నేయేయనంగ
వెలయుచునుండు నివ్విధముగ నింక హలంతసంధులు కొన్ని యమర వినుఁడి
అఖిలశబ్దాంతక్రియాంతనకారము ల్నిలుచును బై నచ్చు గలుగు నెడలఁ
గలుగని యెడలఁ బై కచటతపలు గల్గ నవి గజడదబలై యానకార
ములు సున్నలగుచుఁ బొల్పుగఁ దగు నీయైదు వర్ణము ల్గాకను బైని వేఱె
హల్లున్నఁ జను వచ్చు నల్లనకారము వరుస వీనికి నుదాహరణ లెన్న
రిపు నోర్చె బహుమతి నృపుచేతఁగంటివి నీకంటెఁ జతురుండు నీకుఁ దరము
నీకెన్నఁ బ్రతియు భూలోకాన లేఁ డౌర కవుల రమ్మని వేఁడ కన్వచింతు
వర్థులవీక్షింతు వవని నివసముల నింతువనఁగ నిట్లు నెగడు నింక
రహాళక్షలు త్రవర్ణపదసంధులు గల తెలుఁగులు కొన్నింటిఁ దేటపఱుతు
నచ్చతెన్గునుడుల నంత్యము లగు దురునులులు నడుమను గడలఁ దగిలెడి
తఱిని వానఁగల యుత్వము నిల్చుఁ బోవును హల్లులపై నున్న నది యెటులన
నీడురాజులనంగ నీఁడ్రాజు లనఁ దోడు గలిగె ననంగఁ దోడ్గలిగె ననఁగ
నూరుఁగాయ యనంగ నూర్గాయ యన జాఱుఁగొప్పనా నిడుద జార్గొప్పనంగఁ
గనుఁబండుగ యనంగఁ గన్పండుగన వినువాఁక యనంగ విన్వాక యనఁగ
వాలుమించులునాఁగ వాల్మించులన మేలుకనె నన మేల్కనె ననఁ దగు మఱి
యొక పేరఁగూర్చి పలుకుచోడుపురుషులఁగల యుత్వమట్టుల నిలుచుఁ బోవు
గాడుపు గాడ్పనఁ గడుపు కడ్పన నొక్కొ నప్పొ దక్షన నిట్లు లమరుచుండు
నేరుపు నాఁగను నేర్పునాఁ దనరు నెత్తురనంగ నెత్తునాఁ బరఁగు మఱియు
నులులపై నుత్వ మట్టుల నడుమఁ దగుఁగడనులుల యుత్వ మట్ల తగదెందు
కానుపు కాన్పునాఁ గనుము కన్మన నొప్పఁ గలను చదలన నీగతిఁ దగునికఁ
బఠికింపఁ బూర్వప్రబంధప్రయోగము ల్వివరింతు నొకకొన్ని వినుఁడు తెలియ
నల్లంతములకు మష్ట్యర్థమా నిల్లంతముల కల్ల కూరిచి పలుకులఁ జని
అగడి తగడ్త పొగడిత పొగడ్తనా గిలక గ్గిలయనంగ మొలక మొల్క

నాఁగ మలక మల్ల నాఁగఁ బలక పల్లె నాఁగఁ గొలఁత కొర్త నాఁగ నిటులు
చెరలాట చెర్లాట చెలికానిరాక నాఁగఁ జెలికాన్రాకనఁగఁ దగునింక
నేకపదమ్మున కిత్వ మణఁగుఁ గల్గుఁ గొలిమి కొల్మి యనఁ దగు మఱి పొట్టి
రేను పొట్రేనన నౌను మన్నెఱికము మన్నెర్కమన నిట్లమరు నవలను
దెనుఁగున నైయాలకును విరళత్వంబు వచ్చు నణంగును వయిని పైని
అయిదును నైదును దయివాఱ దైవాఱ నవు నౌను గవులు కౌలనఁగనిటులు
దలఁపఁ గ్రియాపదాంతము లై నరేఫలపయి నుత్వ మంతటఁ బరఁగు నణఁగు
నొకచోట వాల్లుపై నున్న రమాధవుఁ గొలుతురు తలఁపుదుర్గురువు ననఁగఁ
దోయజకువలయాపులు పశ్చిమాద్రిపైఁ గ్రుంకుదు రవ్వడిగనా నింక నవల
లఘువులతుదివాల్లులకును డాపలనున్న సున్న లూఁదుచుఁ దేలుచును దలిర్చు
ఘనుఁడు ఘనుండునా నినుఁగనెను నినుంగనెనన నన్నునునిన్నునని యొడినుఁడు
వులపై నకారంపుఁబొల్లు నిలుచుఁ బోవు నచ్చుపై నుండెడియట్టిచోట
నిన్ను నెఱుంగును నిన్నెఱుంగును నన్ను నెఱుఁగు నన్నెఱుఁగునానిటులఁ దనరు
నవలదీర్ఘములపై నఱసున్న నూఁదరు గూఁడు తూఁడన నిట్లు గొఱలుచుండు
నరయంగ సఁకమీఁద నన్నకారపుఁబొల్లు నూఁదఁగఁ దగు నచ్చుపైఁ దగునెడఁ
బన్నుగ నందిని యున్నటఁతరఁగనా వెన్నుండు సరున కిచ్చెన్నదుటన
నిటుల వెలయుచుండు నికఁజశ్వేతులు తెలిపెదఁ బ్రథమాంతములపయికచ
టతపలె దును గసడదవలో రాముండు గనియె లక్ష్మణుఁడు సెప్పెను గురుండు
డక్కరి భరతుండు దక్కు శత్రుఘ్నుండు పుట్టెనా లక్ష్యము లిట్టివింక
నవల సుబంతపర్యాయఁబు సేర్పడ సర్వవిభక్తులసరణి దెలుపు
దలద్వితీయయు మొదలౌవిభక్తుల యాకాంక్షలేనిచో నలరుఁ బ్రథమ
యలప్రథమయు ద్వితీయయుఁ దృతీయ చతుర్థి పంచమి షష్ఠి సప్తమియు నవల
సంబోధనయు నాఁగ సరకతో నెనిమిదివగల విభక్తులు వఱలుచుండు
డుముపులు ప్రథమగ నమరు నా సను లనునవి రెండును ద్వితీయయనఁ జెలంగుఁ
జేత చేతో డతోఁ జెలఁగుచుండుఁ దృతీయ యావల కై కొఱకనఁ జతుర్థి
వెలయు మఱి, వలన, వలన, కంటెను బొంటె* యనఁగను బంచమియై యెసంగు
నూహింపఁ గి, కిను, యొక్క, లో, లోపలన షష్ఠియై చెన్నారు నరవి నింక
నిందు నందు ననంగ నిఁక యు సప్తమిగ నొప్పు నెదిరిపిలుపు సంబోధన మగు

*పట్టి.

వరుస వీనికి నుదాహరణలు రామునకు, రాముని, రాముచే, రాముకొఱకు,
రామభద్రువలన, రామచంద్రునకు, శ్రీరామునందు, ఓరామ యనఁగ
నవలఁగూర్చునద్వితీయకు గుఱించి యననాహరిగుఱించని యిట్టు లమరు లనఁగ
నల చేసి యనుతృతీయకు వచ్చుటం జేసి యనఁగ రాజిల్లు వలన వనియెడి
పంచమి కలదు శ్రీవలన వనంగ లోవలను షష్ఠి కిలలోపల ననంగఁ
దనరును విషయార్థమునను వర్తించు సప్తమికి ధరతవిషయమునఁ జతురుఁ
డనఁదగు నిఁకఁ దత్సమాదులకు విభక్తు లెక్కడిచందంబు లెవ్వి యనినఁ
బొల్లులును విసర్గములుఁ బోవ సంస్కృతపదములఁ దెనుఁగువిభక్తు లెక్కుఁ
బురుషవాచకములై పరఁగునదంతశబ్దంబు లన్నియు నుదంతమ్ము లగును
నలయుదంతంబు లుదంతంబు లగుచోట నొకనిఁ జెప్పఁ దలంచనొదవు 'డు' వది
తోడ నె యఱసున్నతోఁగూడి రాఁదగు ఘనయశుఁ డనఁగ రాఘవుఁడన నిఁకఁ
గన నాంతసాంతబు శారాంతశబ్దాలలో నొకకొన్ని పొల్పుగ వినుండు
తగ బ్రహ్మ వేధ మాంధాత నేత నియంత హర్త కర్త మొదలైనట్టిశబ్ద
ములకు డుప్రత్యయ మలయుత్వమునురాదు ధాతధాతృఁడనంగఁ దనరునొకటఁ
దగభూర్తముఖ్యపదచతుష్టయముతుద వచ్చు నదంగు దుత్వంబు వినుఁడు
ధూర్తుండుధూర్తు వృద్ధుఁడు వృద్ధు నీచుండు నీచు మూర్ఖుఁడుమూర్ఖు నగడిరనఁగ
లక్ష్యంబు లిట్టు చెలంగును వరుసగ నింకఁ దద్భేదంబు తేర్పఱింతుఁ
గనఁగఁ దిర్యగ్వాచకపదమ్ము లొక్కెడఁ బురుషాఖ్యల వికల్పముగ డుఁవు గని
కొఱలు నెట్లన నురగుం డురగము గజేంద్రుఁడు గజేంద్రమన ఘనుఁడుఘన మన
నరసింహుఁ డనఁగను నరసింహ మన నృకంఠీరవుఁ డన నృకంఠీరవమన
నశ్వోత్తముఁడు నాఁగ నశ్వోత్తమమన నైరావతుండనఁగ నైరావత మనఁ
బక్షీంద్రుఁడనఁగను బక్షీంద్రమనఁ గోకిలేంద్రుండనఁగఁ గోకిలేంద్రమనఁగఁ
బేర్చౌన మఱి వర్ణభేదములఁ దలిర్చు జాత్యశ్వవాచకశబ్దములను
డుప్రత్యయము రొయొప్పనుగతిఁ దెల్పెదఁ గఱిసిలందు బొల్లందు నీలఁ డనఁగ
మఱి జన్నఁ డనఁగ జమ్ముండన సారంగుఁ డనఁగనిట్టు లుదాహరణములలరు
స్థావరమ్ములఁ గొన్ని సరిఁ డువుఁగని మందరుఁడు మందరమనఁగఁ బర్వఁ
తుఁడుఁబర్వతమ్ముగోత్రుఁడుగోత్రము సముద్రుఁడుసముద్రమననిట్టులుసురతరుఁడు
సురతరు వనఁ బొల్చు మఱి యాగతిని ప్రయోగములు కబ్బంబులఁగానమింకఁ
దలఁచు నిదంతశబ్దముల కన్నిఁటికిఁ బ్రథమైకవచనంబు పరఁగ దెందు

హరి మతి వారి యన్నవిచేఁ బ్రాతిపదికము లిదన్తంబు లేటవలనుఁ
దగ నకారాంతపదము పురుషాఖ్యల పుత్వంబు దుత్వంబుఁ బొందుచుండుఁ
ప్రభువు ప్రభుండన రహిగ నిర్విధముగ గురుండు గురువనఁగఁ బరఁగుచుండి
యీదారి నుడులు లేవు దింక స్త్రీలింగ పదములయందు ప్రత్యయంబె
వచ్చును ధేనువు వధు వనగతి నింకఁ దక్కిన యుంయుమంతముల కెల్ల
పుత్వంబు గల్గుఁ బోవుట మీఁద రాహువు రాహునా బాహువు బాహునాఁగ
మేను మేను వనంగ నూ నూను వన రఘు రఘు వన నిట్లు పరఁగు వవలను
పరవిగ గటు పటు శబ్దముల్ రెండు ప్రకారంబునే చెంది కటువు పటువు
నావిరాజిలు నిట్లు లావల నింకొక్క పటుశబ్దము పుల వలలు నెటన
పటుఁడు పటువన నీవరుస నుదాహరణంబులు తెన్ను దనర్చుచుండు
నివి యజంత ప్రథమైకవచనములో నింక హలంత ప్రథమైకవచన
ములవి యెట్లన్నఁ దెల్పుదు నొకకొన్నింటి పరవిమీఁద మఘులిట్ఛబ్దమునకు
మఘులిహా మనఁ బొల్చు మతియు భూభుక్పదము తుదనున్న క కారమున కదంత
మైన జత్వము వచ్చి తోన భూభుజఁ డనఁ జెలఁగుచునుండు నిట్లులను మతియుఁ
దెలియ శబ్దాంత హల్లులకు ద్విత్వము నత్వమును రాఁగ వాక్సుప్రక్షును విరాట్టు
మఘులిట్టు దిక్కును వ్యాప్తి నొప్పును గొదవ హలంతముల కెల్ల బయిను కార
మమరెను కతన నుదంత శబ్దములకైవడి లక్ష్యముల్ గనుఁడు మీఁద
నిత్పదంబు నకును ద్విట్పదంబునకును వేదవిదుంకు నా విద్విషుఁ డనఁ
దనరారుచుండు నీదారిగ నావల నింక నాంతమ్ముల కేర్పటించు
ఇన్నంతములకయి నెనఁగె సుప్రథమైకవచన మిదంతాలవలెన కృతులఁ
జక్రియు వజ్రియు శార్ఙ్గి యన్నట్టులఁ దగు నింక బ్రహ్మశబ్దంబు దక్కఁ
దక్కిన నాంతశబ్దముల కన్నింటి కౌరునామధేయమై యొప్పె నడల
*మువువికల్పమునఁ గలుగుఁ జేను గానిచో నాంతాలఁ బ్రత్యయంబె వచ్చుఁ
కృతవర్ముఁ డనఁగను కృతవర్మ యన దేవశర్ముం డనఁగ దేవశర్మ యనఁగఁ
బుణ్యాత్ముఁ డనఁగను బుణ్యాత్ముఁ డన నా రాజన్పదమునకు రా జనఁదగు
నలయ చేతనముల నాంతాల న్యూక చోటుల ముకారవుకారములు వరుసగఁ
బొసఁగెడు విధము దెల్పుదు నింక మీఁదటఁ గనుఁగొనఁ గర్మముఁ గర్మువనఁగఁ
దనరంగ ధర్మము ధర్మువునాఁ జెల్లు నవల మతుప్ప్రత్యయాంతములకు

*దలలకు మైత్రి.

మంతుఁడనంగను మఱియు వానంతంబులగు వంతుఁ డనఁగఁ జెలఁగు నిటులు
మతిమంతుఁ డన బుద్ధిమంతుం డనంగ భాగ్యవంతుఁ డనఁగఁ గులవంతుఁడనఁగఁ
బరగు నేకాక్షరపదములఁ దర్కఁగ శబ్దాంతదీర్ఘములౌ చనుఁ దెనుఁగున
శ్రీయన హ్రీయన ధీయన స్త్రీయన జ్యాయన *రాయన మాయనంగ
నబల కామిని తను యజ్వ చక్రి యనంగ వరుసతోనివి యుదాహరణములగు
నవలను ముప్రత్యయము వచ్చుతెఱఁ గిఁకఁ దెలిపెడిచేసెదఁ దేట పడఁగఁ
దెలియుండు స్థావరతిర్యక్ప్రాణివాచకముల నేకవచనము మువగు
నగము పన్నగము గంధము నాఁగ నిట్టులఁగ్రుతులంకులక్ష్యంబులెసఁగు మఱియుఁ
గనఁ బ్రథమైకవచనముకారమునకుఁ †గడుబిందుయుక్తబుకార మొదవి
దానంబు ధర్మంబు గానంబు కదనంబు వదనం బనఁగ నిట్లు పఱలు నింక
నాశబ్దమున కౌర్వ నావ ద్యావాభూశబ్దములు దివి భువి యనఁ బొనఁగు నింక
భ్రమపదం బభిలాషపదము నొక్కొకచోట స్త్రీలింగరూపమై చెలఁగు నెట్టు
లన భ్రమ భ్రమ మన నభిలాష యభిలాష మనఁగ నీరీతుల నమరు మఱియు
స్త్రీలింగకీర్తిఁ జరిత చరిత్రము లొక్కచొక్కఁ దనరు రామచరిత యనఁగ
హరిచరిత్ర యనంగ నసురశబ్దము నట్ల యసుర యసురుఁ డన నలరుచుండు
దనరంగ మాతపదమ్మును స్త్రీలింగరీతిఁ జెందును హరిమాత యనఁగఁ
దెనుఁగున నేకవచనములౌ బహువచనములెగాని ద్వివచనంబులు గలుగవు
రహి నింకఁ బ్రథమాది బహువచనమ్ములు తెలిపెడిసేసెదఁ దేటగాఁగఁ
బురుషవాచకములై పరఁగు నదంతశబ్దంబు లన్నియు నుదంతమ్ము లగును
బయిని దెలుంగు విభక్తు లెక్కిరతి నని మాటున్న దెప్పుట నలయుదంత
ములమీఁదను లుకారములు వచ్చు బహుతను రాములు భీములు సోములనఁగ
నలద్వితీయముకలొ నాఱువిభక్తులు పయిచున్నతెఱిని లక్ష్యములై వచ్చు
రాములఁ గనియెను రాములచేతను రాములకొఱకును రాములకత
మున రాములకును రాములయందు ననునిట్టివి యుదాహరణములై వెలయు నింక
సంబోధనలకు ‡అర్థంబు కలుగఁబోల్చు జనవర జనవరుం డనఁగ బహుత

---

* రైశబ్దమునకుఁ దత్సమరూపములు 'రై, రా' అని సార్వత్రికము. కాని వ్యవహారమున నాలుగు రాళ్ళు చేతిలో నున్నవి. అని ధనార్థమున 'రా' ఉపయోగింపఁబడుచున్నది.

† కడుబిందువు, అనఁగాఁ బూర్ణబిందువు. ఇట్టిప్రయోగములు- చింత్యములు. అ, ఖండ బిందుయుత బుకారమొదవి ? ‡ దర్థంబు.

ప్రాప్తదీర్ఘాంతములై యూర యనవచ్చు యతులార విబుధులారా యనంగ
నటుల యదంతంబు లందు దీర్ఘము లగు శౌరీ యనంగను శౌరి యన యు
దంతమ్ములం దుత్వ మత్వమ్ము నాత్వమా సురగురు వా కల్పతరువ యనంగ
స్థావరతిర్యక్పదముల ముత్వము మీఁది యుత్వ మత్వం బయి యొనరుచుండుఁ
జాదన ద్రుమము హంసము యన్వహీ బహుళ ధరవి లాంతము లైన శబ్దములతు
దల లుత్వములు రుత్వములగు గోపాలుఁడు బాలుఁడు దీనదయాళు రనఁగ
వరుస లక్ష్యము లివి యనరయంగ నింక ఇకారాంతముల్ బహుళ ముదంతము లగు
హరులు కవు ల్గిరు లాదిగా శబ్దమ్ము లింక హలంతమ్ము లేర్పరింతుఁ
దెలుఁగులకడల హల్లులకుచు ద్విత్వంబు నుత్వంబు జరగు నీ యొనరుఁ గనుక
త్వక్కుచు వాక్కుచు ప్రాక్కుచు బహుళము త్వక్కులు వాక్కులు ప్రాక్కు లగుచు
రాజన బహుళము రాజులు నాఁజెల్లు బహుళఁ గొన్నిటి ద్విరూపములు వినుఁడు
వేదవిత్తు లనంగ వేదవిదు లనంగ విద్విట్టు లనఁగను విద్విషు లన
భూభుక్కు లనఁగను భూభుజు లన నింక స్త్రీలింగములకు నీరీతి పేళ్ల
దారిగా నల "హలంతాద్వా" యనెడి సూత్రఘంటి హలంతశబ్దములమీఁదఁ
డాబ్వికల్పతచే నడరఁగ నలసమిత్పదము సమిత్తులు సమిధ లన మఱియు
దిక్పదంబుకు దిశల్ దిక్కు లనఁగ నిట్లు వెలయుచు లక్ష్యము ల్వేఱు వేఱుఁ
దగు నింక మీఁద ద్విత్వముగల్గ నణఁగంగఁ దాంతంబులవి యేకతను బహుళము
రూపద్వయమున మరుత్తు మరుత్తన మరుత్తులు మరుత్తులన రాజిలు మఱి తగు
నింద్రజితుఁ డనంగ నింద్రజిత్తుఁడు నా పరీక్షిత్తుఁ డనఁగ బరీక్షితుఁ డన
నింక యుష్మచ్ఛబ్ద మేకత నీ యన బహుళము మీ యనఁ బ్రబలు దానఁ
బ్రథమైకవచనాన వచ్చు వు కారంబు రహిబహుత్వమున రుగలుచు వచ్చు
నీ వనుచోటుల నీవనియుచు దనరారు నీవీవు మీరు మీర లనఁగ
నెనఁగు నస్మచ్ఛబ్ద మేకత నేయన బహుళము మేయనఁ బరఁగి ప్రథమ
నేకవచనమున కెనఁగు నుకారంబు బహువచనమున ము వచ్చు నవల
నరయ నా, మా, యన నఖిలవిభక్తుల నేకత్వబహుళతల నెనఁగు వరుస
నే నను వలుకున కే ననఁగా వచ్చు మే మనువలుకున కే మనఁదగు
భూమి నే నేనన మే మేమనఁగ నొప్పుఁ గవిరాజు లివి తెల్ప గనవలె నింక
నరయంగఁ బంచవిధాంధ్రశబ్దములలో దేశీయముల నచ్చ తెనుఁగులందు
సరవిగా నేకవచనబహువచనముల్ వివరింతుఁ గొన్నింటి విశదముగను

గనుఁడు తిర్యగ్వాచకపదమ్ములందునఁ బరఁగు నొక్కెడను ముప్రత్యయంబు
వారువ మనఁ గౌరువ మన నుదాహరణంబు లీకిఁ దనర్చు నవలఁ
దెలుఁగుల దేశ్యాల నల ప్రాతిపదికంబె ప్రథమైకవచనమై పరఁగుచుండుఁ
గలువ వలువ నాఁగ గడి మడియనఁగను జెఱువు హరువు నాఁగఁ జెలికపాలఁడు
ఎమ్మె గేదెయు గాదె తమ్మె దివ్వె యనంగ మల్లె రొల్లె యనంగఁ జెల్లు నవలఁ
దగఁ బడి సోలమంత మొదలౌ నుడుగుల బార మూర మొదలౌ పేరులందు
నల మొఁడుప్రత్యయం బలసున్నతోఁ బ్రమాణార్థసూచకములై యమరు చోటఁ
బదెఁడు సోలెండు ముంతెఁడు నాఁగ బారెఁడు మూరెఁడు నాలక్ష్యములగును మఱి
అచ్చతెనుఁగున నదంతపురుష వాచకపదమున కుప్రవికల్పత తగి
వరుసగ-పాప పాపఁడు గొల్ల గొల్లఁడు మాల మాలఁ డన నీమాడ్కిఁ దనరు
నవల నుదంతములందుఁ డుప్రత్యయము తగి చెలువుఁ డనఁ బొలుచు నొకట
బహువచన మగు లు పరమైన పూర్వవర్ణముల కుత్వం బిదంతముల వచ్చు
నరి యదియేకవచనమువలె లుకార మమర బహువచన మగు నరు లన
నిఁకమీఁద నొకకొన్ని యేర్పఱుతు వినుండు రహి కొక్కుమీఁద క్కరముల చేత
బరఁగు నిదంతశబ్దంబుల నడిమి యక్షరముల యుత్వంబు గలిగెనేని
గనఁ దుది నడిమి యికారమ్ములకు రెంటి కుత్వంబు వచ్చి బహుత్వమునను
గలుములు ములుకులు గరుసులు నా నిట్టి లక్ష్యములవ్వరుసఁ జెలంగు నవలఁ
గోల నను శబ్దమ్ము గో నను శబ్దమ్ము లవి బహువచనమ్ములకు గులు గని
కోలనులు కోలఁకులు గోనులు గోఁగులు నానొప్పు మఱి పేను మీను చేన
న విదియు బహువచనముల లుత్వము వచ్చి పేలు నా మీలు నా జేలనఁ దగుఁ
గనఁ బెండ్లి యన్పదమునఁ గల లత్వంబు విరళమై పెండిల నెసఁగఁ దనరు
బహుత నిండ్లని యిడిప్రత్యయం బివి చెంది పెండ్లిండ్లు నాఁగను వెలయు నవలఁ
బల్లు విల్లనుచోట బహుతను బిందుపూర్వకముగా డులు వచ్చి పండ్లు పండు
లిం డ్లిండు లన నిట్లు తెనఁగును మఱి యచేతనము లైనట్టి శబ్దముల కెల్ల
బహుత నట్టులు డులు వచ్చి కండ్లును ముండ్లు ననఁగ నీరీతుల నమరు మఱియు
వినుఁడు విల్లను చేతనశబ్దమున కెన్న బహుత డులులు రెండు వచ్చు నెడల
విండ్లన విండులు విల్లులు నాఁగను యాపత్రయంబున యాధిగాంచు
డుటులపై యచ్చు లుండుట బోవుఁ బాదులు పండ్లు నాఁ జెందులు చెండ్లనంగఁ
దేఁటులు తేంట్లు నా బోఁటులు బోంట్లు నా నగడుఁ ఖండికచేయుసేయు వాయు

యనెడు పేరులతుదలను బహువచనమ్ములం దులువచ్చుం గనుండు లక్ష్యములను
చేతులు నేతులు వాతు లన్నట్టుల నావల నంత్యములైన డురులు
లకు లుంకారము వచ్చు దత్త్వాది కత్వమాం బైరున్న యుత్వంబు వాయు నొకట
వినుండుల్రాదులు ల్రాళ్లు పేరులు పేళ్లు కాళులు కాళ్లు నాగను వెలయుచాయి
వేయి రేయుల వ్రాయి నాయుక్తు లట్టులౌ చాలు వేలును రేలు వ్రాలనంగ
నిఁక నేకవచనమ్మునకు బహుత కొకవగ నయసు డాలు కేలనఁగ నిరులు
పాలు చాలన నిట్లు పరఁగు ధాన్యములపే ళ్లరుములు జొన్నలు వాళ్లు వడ్లు
గోదుమ లులువలు కొఱ్ఱలనఁగఁ జెలియలు కోడ లా ల్మఱఁద లనుపదము
లతుదల ద్రులువచ్చులరుఁ జెలియం ద్రుఃకోడం ద్రునాం ద్రునుమఱఁదం డ్రనాఁగ
నావలను పొంగలిపూవులు దక్కను దీవలం దరుల వ్రతిలేడిపేళ్లు
వానిపూవులయందు వ్రతిల్లు బహుతను మల్లెలు సంపెగ ల్మొల్ల లనఁగ
నిఁకమీఁద నొకకొన్నియేర్పరించెద లెన్స యురయుండి వాఁడువీఁడన నివిబహు
వచనములను వాండ్రు వారు వార లనంగ వీండ్రు వా వీరు వా వీర లనఁగ
నీరీతిఁ దనరారు నీశబ్దముల కెల్ల బహుతను ద్రురు లిధి వచ్చు నిటుల
గాఁడునకును గాండ్రు గారు నాఁ దగు పాళెగాండ్రు నాఁగను బాళెగారనంగఁ
గొండ పౌఁ దండ రేమొండ చంద్రను శబ్దములను బహువచనమ్ముల లు వచ్చి
గొండ లనంగఁ బాండండ లనంగ రేయొండ లనంగను జంద్ర లనఁగఁ
దగుఁ గూఁతుర నెడి శబ్దమునకు రుత్వంబు లోలఁగును నిలుచు గూఁతురును గూఁతు
కూఁతురు ల్గూఁతులు కొఱలందు రన నిట్లు లిఁక ద్వితీయవిధంబు తేర్పరింతు
నా దేశముల నగు నలయుదంతములకు స్వాభావికోదంత శబ్దములకుఁ
బురుషాఖ్యలగు చోటఁ బొసఁగు నిఁ నులు రెండు రాముని గాంచెను రామున రసె
శంభుని నడిగెను శంభు నర్థించెనా వరుసతో నివి యేకవచనము లగుఁ
బొరి నుదంతంబులు పురుషాఖ్య గానిచో భువిన కారపుఁ బొల్లును వు ను నిలుచు
నజరభూమీజమున్ హరివాయు ధేనువు నడిగెఁ జెట్టుం గట్టు వదుగఁ దవఁగ
నలయిదంతముల నదంతమ్ములను నట్ల పొసఁగు నకారంపుఁ *బొల్ల యొకటి
కౌరి నీక్షించెను కౌరిఁ గనుంగొనె నతివ నారసె బ్రహ్మ నడిగె ననఁగఁ
దగు నుదాహరణము లగు నింకిట సకర్మకములైన క్రియలపైఁ గలిగెనేనిఁ
గన నచేతన వాచక పదముల ద్వితీయ లోకచోటఁ బ్రథమ మై యొప్పుచుండు

* పొల్లయని యదంతరూపము కూడ నీకవి కిష్టము. అది యుచితము గాకచ్చును.

బలుఁడు సొమ్ములు దాల్చెఁ జెలులు కోకలు గట్టిరి నసూతిమిన్నదన్న నన మఱియు
వలనకర్తృకములై పఱల నారీతుల గిరు లొప్పె ననఁ దరు ల్పెరిఁగె ననఁగ
నగునిట్లు యిఁకఁ దృతీయకు వివరించెద స్థావరతిర్యక్పదములు విడిచి
కనఁ దృతీయాదులకును లోనుగాఁ బురుషాఖ్యపదములపైయక్షరముల
తుదలయుత్వములపై నొదవు నికారము వహి వికల్పమ్ముగ వచ్చుఁ గృతులఁ
దగుకిమష్టికి నిత్వ మగుఁ గుమష్టికి నత్వ మమరుచునుండు నీక్రమము వినుఁడు
సోమునిచేతను సోముచేత ననంగ గురునికొఱకు గురుకొఱకు ననఁగఁ
గేశవునివలనఁ గేశవువలననా నజుని కజునకన నలరుచుండు
నావల మఱి తృతీయావిభక్త్యర్థంబున మయి మె యనునుడు లమరు వినుఁడు
మానివర్యులఁ బ్రీతిమయి నొక్కు వారుఁ దనవారిభక్తిమెయిఁ బొల్చు నభవుఁ డనఁగ
నిఁకఁ జతుర్థి వచింతు నేర్పడ రామునకై రాముకొఱకనంగ మఱి యువల
నరసిఁ జతుర్థికి షష్ఠి వచ్చును బ్రాహ్మణునికి దానం బిచ్చె ననఁగఁ బ్రాహ్మ
ణునికొఱకిచ్చె నంచు నెఱుంగఁ దగు మఱి వేంకటాచలపతి కంకిత మన
నాహరికొఱకు సమర్పితం బనుటయే పద్యంబు వేదాంతవేద్యున కన
దండితరాక్షసాధ్యక్షునకుఁ బ్రొక్కు లనఁగ నిట్టివి చతుర్థ్యర్థము లగుఁ
బయిని బంచమికిఁ బొంటె యనంగఁ దనరారు బుధుఁడెవ్వఁడు నలువపొంటె ననఁగఁ
గృష్ణునికంటెను గృష్ణుకంటె ననునా నిఁక షష్ఠీక్రమం బేర్పరింతుఁ
దగును కారాంతశబ్దములకు కునులు పై నగు నెడల నకార మాది నిల్చు
ననుటచే నలిబలమున కింద్రజిత్తునకును దేవగురునకు ననఁ దగు నిఁక
వరునిఁ బెండ్లాడుకు వంతుకు రాజకుఁ గైలాసముకుఁ బ్రయోగములు గలవు
మొనయఁగ నలిబలముకు నింద్రజిత్తుకు ననియిట్లు ముకుతుకు లమర నెందు
వహికినులకు నులపుము నకారంపుఁబొల్లు లుండుఁ బో నచ్చు పైనుండు నెడల
మునికి నెనయె మునికెనయె తనకు నెనయె తనకెనయె నాఁగ నిటుల నవల
నల్ప్రాతిపదిక మదంతంబు గాసిచోఁ గుకనుల కాదినెక్కొనదు నత్వ
ముచలకు రమకు నృపాదికి గిరికి నాఁగ వరుస నిట్టుల నుదాహరణము లగు
షష్ఠి కొక్కెడ విశేషణములఁ బ్రథమలో ఘనభుజాబలుఁడు భీముని కనంగ
నమితబలుఁడు కౌరవాధిపున కనంగ-నింకి సప్తమి తెఱం గేర్పరింతుఁ
బురుషాఖ్యల నదంతముల కికవచనంబు కయినుండిన ని వికల్పముగ వచ్చు
నానికారము రాసిచో నకారము వచ్చు హరునియందు హరునం దనఁగ మఱియు

నప్రాణిపదములయందుఁ దిర్యక్ప్రదముల నేకవచనంబు గలుగఁ బైన
నినలు రెండును రాక దనరుఁ బలకయందు నవనియందనఁ బక్షియందు నంచ
యందన్న యట్టు లుదంతమ్ములైనచో నమరు నత్వము వికల్పమున వినుఁడు
హరువునందుఁ జెఱువునం దన హరువందుఁ జెఱువందునన్నట్లుచెల్లు మఱియుఁ
బసువునందు ననంగఁ బసువందు ననఁ దేలునందుఁ దేలందు ననంగ నవల
సతిసప్తములు గల్గు జాడలయందు సప్తము లెల్లఁ బ్రథమరూపములు దాల్చుఁ
జుక్కలు వరుసఁగా తోరణగండ్లరా హరి యక్కునునకుఁ బ్రాపగుచునుండ
నన మఱి హరి వెలయ నసురాళి పొలియు నిలఁ దనరఁగ గాడ్పుమలయు ననఁగ
నుగ్రనిభక్తిసేయుడు ధనమిచ్చుడు రసికులకు ఫలంబు లొసఁగుడు నన
నరవి నిట్టివి సతిసప్తములై యొప్పు నింకఁ దద్భేదంబు తెలుపఁబలుతుఁ
గాలవాచకముల కడల సప్తమికిఁ బ్రథమ వచ్చు రేమెలంత నిమురగనెఁ
బగలు మేల్లనియుండెఁ బడఁతులతలమిన్న మొసఁగు వర్షాకాల మెట్టిదొరలు
దండువెడల రన ధరణీధవుకుమారుఁ డేఁడాది చదివెఁ గావేరిపరువు
నెలవర్తిలునదినా నెలదినాలగు నీత యనఁగ నీక్రియ నుదాహరణము లగుఁ
దెలియ నచేతనమ్ముల సప్తమికిఁ ద్వితీయకు తృతీయము వచ్చు నది యెటులన
వని నున్నది మదేభవార మడులఁ దనయుసిని జక్కగఁజేసె నంగన మెయిఁ
గలప మలందెను బలిమి నసురగెల్చె ననసిట్టు లక్ష్యము లగునుఁడు సుకవు
లచ్చతెనుంగున నప్రాణివాచకోదంతములపయి సప్తమికి మఱి తృ
తీయకు నేఁ వచ్చుఁ దెలియ నాదేశమై కొమ్మున న్నిల్చెఁ గొంగునను విసరె
ననఁగ నిట్టుల నుదాహరణంబు లగు మఱి యప్రాణివాచకోదంతముల నె
కన్ను వెన్నును జన్ను మిన్నను నుడులకు గుంట వెంటను జంట మింటననఁగఁ
జనుఁ ద్వితీయను బంచమిని సప్తమిని నొక్క రూపమౌ లక్ష్యముల్ రూఢివినుఁడు
చెలికంటఁజూచెను చెలికంటఁబొడమెను నిదికంటఁగాటుక నిడియె ననఁగ
నెలయుచునుండు నావల మఱి యప్రాణివాచకాదంతశబ్దములపయి నె
సఁగుతృతీయకును బంచమికి సప్తమికి నుకారము వచ్చు లక్ష్యములు వినుఁడు
తరలాక్షి బాహులతం గట్టెఁ జెలువుని లతను విరుల్పుట్టె లతను జివురు
తగు నన నిఁక ఇదంతముల నాత్రి విభక్తులందుఁ బొల్లునకార మల నికార
మమరంగ వచ్చును విమతుం డసినిదెగటారె నసిం దెగటారె ననఁగఁ
గ్రౌంచము తొలిని రాయంచలు వెడలెనాఁ గడలి నిర్దరఁ జెందెఁ గంసవైరి

యనఁగ నిట్టుల నుదాహరణలు తగు నింక స్థావరప్రాణివాచకము లగుచుఁ
దగు నుకారాంతశబ్దము లకారాంతము లగు పంచమీతృతీయలను సప్త
మి నల బహుత నేకతను రెంట ను తెలుంగు గట్లనువచ్చెను గట్లవచ్చె
ననఁ జెలి వ్రేలఁ జూపెను వ్రేళ్ళఁ జూపెనా నొకయూరనిలుచు వాఁడూళ్ళనిలుచు
నన నింక నీరు గోరును నోరని యెడి శబ్దము లదంతంబు లౌతతిని రేఫ
లకు టకారములు వాలాయంబుగా వచ్చు నీటను గోటను నోట ననఁగ
వీడు త్రాడును గోడు గూఁడను శబ్దముల డకారముల టకారములు వచ్చు
వీటఁ ద్రాటను గోట గూఁట నాఁదగు నింక నావలఁ గిణ పరమైనయెడను
బూర్వమైన టకారముపయి నిత్వమువచ్చి యేటికి నేఁటికి నేఁటి కనఁగఁ
దనరారుచుండు నుదాహరణము లిట్లు క్రమమొకింతయుఁ దప్పక నిఁక నవల
వహిని నచేతనవాచకస్త్రీలింగములకు విశేషణా ల్పున్నపుంస
కములునై వరిల్లుఁ గనుఁగొనుం డిఁకలెస్స హరిదృష్టి భాగ్యదాయక మనంగ
వెన్నునిసభ మఃశీవిలసితం బన నింకఁ దెలుఁగుబహువచనములకుఁ బ్రాణి
పదము వెలిగ నేకవచన మది విశేషణమయి తగు హరిగుణములు ఖ్యాత
మనఁగ నన్వర్థంబు లధికంబన నడగం డ్లాస్య నవత్నైన మయ్యె ననఁగ
నావలఁ దెలుఁగున నవ్యయాలయినట్టి పదములు కొన్ని యేర్పఱుతు వినుఁడి
యప్పు డిప్పుడు గాన నచ్చట నిచ్చట నక్క డిక్కడఁ గాక యాడ యీడ
మఱియు వేమఱు పలుమఱు గావున నటుగనక వెండి క్రమ్మఱ నాఁదగు నిఁకఁ
దెలుఁగున నొకకొన్ని స్త్రీ ప్రత్యయంబులు తెలియఁజెప్పెద సత్త్వులు వినుండు
మొదలను గుణపదముల నెనయుచు మీఁద నాలున్న దానికి రాలు వచ్చు
రేఫ కచ్చునకును గృతుల నొక్కొక చోట యతులు వికల్పాన నమరియుండు
జవరాలు గొడ్రాలు చనురాలు ముద్దరా లనఁగ నిల్లా ల్వాలయాలు దక్క
నవల నాఁడను ప్రత్యయము వచ్చి వగలాఁడి చిన్నెలాఁడి యనఁగఁ దెలుఁగు నింక
నలకత్తె యను ప్రత్యయము వచ్చి సొగసుకత్తె వెలకత్తె చెలికత్తెయనఁ దనరు
నంత ఎత ప్రత్యయము వచ్చి గుబ్బెత కొమరెత యనఁగఁ దగును మఱి యొఱు
కెత చాకెత తిరుమాలెత బోయెతన వయోజాతివాచకముల సరణిఁ దనరు
నవల సాని ప్రత్యయము వచ్చి యేలికసానినా ముంతరసాననఁ దగుఁ
బూవుఁబోఁడి మెఱుఁగుఁబోఁడినా సుకుమారతను మనోహరతను దనరి రెండు
ననువుగ మతుబర్థమున నిపాతము లగు రహిఁ జక్క నిటువంటి ప్రత్యయముల

నాద్యచ్చులను యతు లమరింపరాదింకఁ గారకములు తెల్పుతీరులు వినుఁ
డవలను క్రియకు హేతువనంగఁ దగునది కారక మనుపేరు గాంచు నదియు
రహిఁ గర్తృకర్మకరణసంప్రదానముల్ కడునపాదానాధికరణము లని
యాఱువిధమ్ముల నగుఁ గారకమ్ము లవియె త్రయోవింశతివిధములఁ దగు
కర్తృకరణకారకములయందుఁ దృతీయ కర్మకారకమున కడుద్వితీయ
రహిసంప్రదానకారకమునందుఁ జతుర్థి దారిగా నలయపాదానకార
కమున బంచమి యధికరణకారకమున సప్తమి దగు వరుసఁగ నెటు లన
నీవలఁ గెవ్వ రీత్రోవ గాననియది తెలివిడిఁజేసెదఁ దెలియుఁ డింకఁ
గడువేడుక స్వతంత్రకర్తయు హేతుకర్తయుఁ గర్మకర్తయుఁ దగ నభిహిత
కర్త యనభిహితకర్తయు నని కర్త యైదు తెఱంగుల నలరు నందు
తేఁ డిల నేలుచున్నాఁడనఁగ స్వతంత్రకర్త యగుచు లెస్స గానఁబడియె
వినయవంతులు హితంబునుబొందుదురు వారిఁ బొందించుహితమునుబుద్ధిమంతుఁ
డనుచు నీలాగున ననువొందఁ జెప్పిన సూత్రరీతిగా నిది హేతుకర్త యయ్యె
హీనులదోషము లౌనె కవ్వడు నని రహిదోషపదము కర్మంబు లేక
కర్తతానే యయ్యెఁ గనుక లెస్సగ నిది కనుఁగొనంగాఁ గర్మ కర్త యయ్యె
గొనకొని సూపకారునిచేత నన్నంబు పక్వంబుగాఁ జేయఁబడియెను నని
యన్నంబు ప్రథమయై యలరెను గనుక యభిహితకర్తయగుచు వెలయుచుండు
వండు సువారంబువాఁ డన్న మనఁగ నీకరణి యనభిహితకర్తగు నిఁకఁ
గర్తకుఁ గ్రియచేతఁ గడునిష్టముగఁ బొందఁ దగినదిఁ కర్మాఖ్య దనరు నదియె
ఈప్సితకర్మ మనీప్సితకర్మంబు నలయీప్సితానీప్సితాఖ్యకర్మ
మకథితకర్మంబు సకర్తృకర్మం బభిహితకర్మం బనభిహితకర్మ
మనుచుఁ గర్మంబు సప్తాహ్వయంబులచేతఁ దగుఁ దెల్పెదను వరుసగ వినుండు
జనపతి యన్నంబు సాపడియెను నన నీప్సితకర్మాఖ్య నెసఁగుచుండు
మును మూర్ఖుఁడు విషంబుఁదినియె ననఁగ నిది యయ్యనీప్సితకర్మయగుచుఁ దనరు
దొరకొని బాలుండు దువ్వఁగప్పినపాయసాన్నంబు మెసవెడి ననఁగ నిదియె
యీక్షింప నీప్సితానీప్సితకర్మాభిధానంబుచేతను దనరు మిగుల
నా దేవదత్తుండు యజ్ఞదత్తునెఱిగొంగడి నడిగెడి నని వడిగ రెండు
కర్మంబు లునుప నకథితకర్మం బగుచుండును గృతులందు నూహసేయ
మూర్ఖ శిష్యుఁడు గ్రామమునుగూర్చి పోయెడిని గురుండు తచ్ఛిష్యునిమదినిఁదలఁ

పుచు గ్రామమునుగూర్చి పోఁజేయుచున్నాఁ డనిన శిష్యుఁ డలకర్తను గనియెను
గనుక నిట్టిది కర్తృకర్మనామంబుచేతను దనరారుచుండును గణింప
శ్రీయజ్ఞదత్తునిచేఁ జాఁప వడి నల్లఁబడుచున్న దనఁ జాఁప ప్రథమమైన
కతన నిదియె యభిహితకర్మనామధేయంబుచేఁ బొల్పుగ నలరుచుండు
యజ్ఞదత్తుఁడు చాఁప నల్లుచున్నాఁ డనుకరణి యనభిహితకర్మ మయ్యె
నల క్రియాసిద్ధియం దత్యంతసాధనం బౌనది కరణాహ్వయ మగు నదియె
గణనగ బాహ్యకరణము శారీరకరణ మని కరణంబు ప్రబలు రెండు
తెఱఁగుల నెట్లన్న దేవదత్తుఁడు కత్తిచేతను జక్కనిచెట్టు నఱకు
చున్నాఁడనఁగ నిది యూహింప బాహ్యకరణ మగుచుఁ దలిర్చు రహికినెక్క
శ్రీశుండు కన్నులచే రూపమును గ్రహియింపుచున్నాఁడన నిట్టి దెల్లఁ
బరికింప శారీరకరణాభిధానంబు చేతను మిగుల రాజిల్లు నింక
నీవి యొసఁగుట కెవ్వాని గోరు నాతఁడె సంప్రదానాభిధఁ గను నదియు
మఱి ప్రేరకమ్మనుమంతృకమ్మును ననిరాకర్తృకమ్మని రహిఁగ సంప్ర
దానమ్ము త్రితయవిధము లగు నెట్లన గురుపుణ్యుఁ డగ్రజుకొఱకు నావు
నిచ్చుచున్నాఁ డన నిదియె ప్రేరకసంప్రదాన మగుచు లెస్సఁ దనరు మహిని
ఋషిరాజటు తెరువరికిఁ జెట్టునీడ నొసఁగుచున్నాఁ డన సరవిగ నిది
యనుమంతృసంప్రదానాభిధానంబుచేతను రహికట్టియుండును దలంప
నరుఁడు హరికొఱకు విరియిచ్చుచున్నాఁ డనఁగ నిది పరికింప నాడెమమర
నల యనిరాకర్తృకాహ్వయసంప్రదాన మగుచుఁ దగుఁ బ్రబంధముల నింక
నొకచోటునుండి వేఱొకచోటి కరుగుట గానిపించిన నపాదాన మగును
జల మచలం బని యల యపాదానంబు రెండుపేరుల నొప్పుచుండు నంపు
రాతు కదలెడి గుఱ్ఱమువలనఁ బడుచున్నాఁ డన దీనిచందము గణింపఁ
దగుఁ జలాపాదాన మగుచు నీలాగున నెసఁగుచు నుండును గృతులలోన
నాగి యజ్ఞదత్తకుం డూరనుండియుఁ జనుదెంచుచున్నాఁ డనఁ దెలియ నిదియె
నలువుమీఱ నచలనామకాపాదాన మనుచుఁ బొల్పెసఁగుఁ గావ్యములనింకఁ
గడుఁ గ్రియఁజెందిన కర్తృకర్మముల యాధార మధికరణమా రహి నిది
యలయభివ్యాపక మనఁగ నౌపశ్లేషికం బన వైషయికం బనంగ
నవల సామీపికం బన నధికరణము నలు దెఱంగు లను జెన్నలరు నందు
నువ్వులయందున నూనె గల దన నిదియె యభివ్యాపకాధికరణ మగు

గురుఁడు మంచమునందుఁ గూరుచున్నాఁ డన నల్ల యౌపశ్లేషికాధికరణ
మగు బ్రాహ్మణుండు గావ్యమునందుఁ గుశలుఁడౌ నన నిది వైషయికాధికరణ
మగును ఘోషముఁ గంగ యం దన సామీపికాధికరణ మగు నవల నింక
నదె మొదలిపదము తుదియక్షరమ్ముతోఁ బెఱనుడి మొదలియక్షరము గదియ
నదికించిన సమాస మండ్రు కోవిదు లందు నంధ్రభాషకుఁ జెల్లు నవియు వినుఁడు
తత్పురుషము కర్మధారయమును బహువ్రీహి ద్విగువు ద్వంద్వవిధము నవ్య
యీభావ మనఁ దగి యిత్తెఱఁగుల నమరు సమాసము లవియె యరయ
వింతమీఱఁగఁ బంచవింశతివిధములఁ బరఁగును దెలిపెద వరుస మీఱ
రహిగ నుత్తరపదార్థ ప్రధానం బయి తత్పురుషం బది తనరుచుండు
ననువొంద నన్యపదార్థ ప్రధానమై యొందు బహువ్రీహి యెసఁగుచుండు
నమరంగ నుభయపదార్థప్రధానమై ద్వంద్వసమాసంబు వఱలుచుండు
నరయంగఁ బూర్వపదార్థప్రధానమై యవ్యయీభావ మొప్పుచునుండు
పయిమెయి నడుగుమెయి యన నివి ప్రథమాతత్పురుషములయి మలయుచుండు
దట్టిమోపరి కొండతాల్పరి యన ద్వితీయాతత్పురుషములయి యలరుచుండుఁ
జేయీఁతయన దొంగచిల్లర యనఁ గత్తినఱకునాఁ బలుఁగంటినాఁగ గోటి
జీర యనఁగ రాచపోరునా నివి తృతీయాతత్పురుషములయి యమరుచుండు
వలపుతిలక మనఁ దలుపుపలక యన గడియమ్రా నన మందుకాటుక యనఁ
దేలుమందనఁ బాముమూలిక యనఁ జతుర్థీతత్పురుషములయి తేజరిల్లు
మోమోట మనఁగను బాముబీ తనఁగ నెత్తురుకళ యనఁగఁ గిత్తుబయి మనఁగ
ఖ్యాతి నన్నియుఁ బంచమీతత్పురుషనామమున వెలయుచునుండు ననువుమీఱ
దొరతీవి యడవిజోడులు రాచకొమరుండు కందోయి పూఁదావి కల్వదండ
పగడాలగని యూపుగము లనంగ షష్ఠీతత్పురుషములయి చెలువుగాంచుఁ
దగ మఱి షష్ఠ్యర్థతత్పురుషములందుఁ గర్మధారయములఁ గన్గొనంగ
నలవిశేష్యపుఁబద మంత్యముకారమ్మునకుఁ బునాదేశ మంతటను వచ్చు
హల్లుపై నుండిన నచ్చుపైనున్నఁ బుటాదేశ మమరు నెట్లనిన వినుఁడు
వాదపుఁబంతంబు జూదపునవ్వు సున్నపురాగు సున్నపుర్రం గనంగ
ముత్తెపుంబాపట ముత్తెపాప టన నెయ్యపుటాదరమ్ము మోదపుటలు కన
వేలుపుటింతి నా వేల్పుటా వన నందలపుటను సన నిట్లు లక్ష్యము లగు
నిఁకఁ బుటాదేశ మొక్కెడ లే దుదంతాల మిన్నేఱు మొగమంద మన్నయట్లు

రూఢి షష్ఠీతత్పురుషములం దుత్వ మంత్యమునందుఁ గల్గు పదములపై ని-
గలిగిన కచటతపలకు ద్విత్వము వికల్పముగ నొక్కొక్కచోట వచ్చు వినుఁడు
పువుఁబాళె నాఁగను బుప్పఁబాళె యనఁ బువ్వుఁబాళె యనఁ ద్రివిధంబులఁ దగె
ములుఁగొన పలుదీపుఁ ముకుఁజెఱమలు రేఁగుఁబండ్లన నిట్టులఁ బరఁగు మఱియు
షష్ఠ్యర్థతత్పురుషమునందుఁ గొన్ని పేళ్లకు ద్విత్వ మది వికల్పగతి రాను
పాముకోఱ యనంగ వేముతీ పనఁ బలుకునురు తీరనఁగ ముక్కుచెమట యనఁ
జను, కను, నా నిట్టి శబ్దములతుదల నెఱసున్న దగు నూఁద నగడుఁ దేల-
నఱసున్నయై యుండు నరయంగఁ బైని హల్లాదులసంధిసేయఁ గనెడితఱి
షష్ఠ్యర్థతత్పురుషను జనుంగవ యనఁ జన్నుంగవ యనగఁ జనుఁగవ యనఁ
గన్నుంగవ యనంగఁ గన్నుఁగవ యనంగఁ గనుఁగవ యనఁగ నీకరణి మఱియు
నీరెండుశబ్దము లేకాక్షరములైనఁ బయినుకారము పొల్లయయి తనరును
సున్నగా దెటువలె శోధించిచూచిన నవల హల్లుల ద్విత్వ మగును సంధి
ఘటియింపఁ జగ్గవ కగ్గవ యనఁదగు దీనికి బిందుయతి యిడఁ జెల్ల
నేకాక్షరముల కొక్కెడఁజెల్లు నీరెంట రెండక్షరముల నుం*డలయతి
యవల జక్కవకవ యనఁదగునట్టి త్ర్యక్షరములకవకు ద్విత్వంబు చెల్ల
దదిదంతము లయినపదములు గొన్నింటి జాడ లెఱింగింతు సరవి వినుఁడు
మొలకట్టు వలచూపు తలపొక్కు తలతిమ్మిరి యనుపేళ్లకు ద్విత్వగతి చొరదు
మడిచాలు పులికూన కుడిప్రక్క సిరితెల్వి యనుపదముల ద్విత్వ మమర దింక
మును సంస్కృతము లయ్యుఁ దెనుఁగు లౌ నొకకొన్ని శబ్దము లౌ వానిజాడ లెల్లఁ
గనిపింతుఁ బనసపం డనఁ గూడలోపల ననఁ గందకుంప నా నలరు నింకఁ
గనుఁగొన షష్ఠ్యర్థమున నుకారాంతశబ్దములపై నచ్చున్నఁ దగు నకార
మధిపునానతి యన నభవునాజ్ఞ యనంగఁ గూఁతుకోడ మెనాఁగఁ గొఱలు మఱియుఁ
దెనుఁగుటక్కర మొక్క టునిచి యాదిని బయి సంస్కృతపదము లుంచఁగ సమాస
మగును నా, నీ, తన, యనునుడిలో దుత్వ మబ్బును బోవు షష్ఠ్యర్థమందు
మఱియు నీ, నా, యను మాటలరెంట సమాసమగా ద్విత్వ మమరదు వినుఁడు
నావచోవైఖరి నీవిభవస్ఫూర్తి తనకళాసంపత్తి యనఁగ నింక
నాదువిద్యాప్రౌఢి నీదువిలాసంబు తనదుభుజాబలం బనఁగ మఱియుఁ
దనఘనకీర్తిప్రతాపకాంతు లనంగ నీయసమానసాహితి యనంగ

*ఇట్టి ద్రుతసంధులు కవిత్రయేతరగ్రంథములందుఁ గ్వాచిత్కములుగాఁ గనుపట్టుచున్నవి.

నావిక్రమనిరూఢి నా లక్ష్యములు మఱి యిసుదంతసంస్కృతపదములపయిఁ
దెనుఁగుసమాసపుఁ దెఱఁగు లెఱింగింతు మునిపట్టి తరువాఁడు లనఁగ దంతి
కొమ్ములు సుకవిపల్కు నరాతిపోరు నా నెసఁగు షష్ఠ్యర్థమం దిటుల నింక
నమరు నదంతశబ్దముల కొక్కొకచోట దినవెచ్చ మనఁగను దినవహి యన
సంబంధషష్ఠి యొసఁగుఁ దెన్గుపదముపై సంస్కృతపద మున్న సరవి నదియుఁ
గనిపించుఁ గోనశాఖ లన దొంగవిద్యనా వానకాల మనంగ వఱలు మఱియు
నూహింప నింతిమృదూక్తిమాధురి కన తమకెల్లు పాటపాటవ మన నింక
సంబంధషష్ఠి కెచ్చటను బ్రథమ వచ్చు గుఱువుమాటన సైన్యమురభటి యనఁ
దేటగా నింక నొప్పు స్త్రీలింగము తెనుఁగింపంగ నెంత సమాసమద్యమమునఁ
దతనాదకాళిందితటమున మహిమగలతమసతీరసికత యన నింక
ముల్లు విల్లు లిల్లు బొమ్మ వెన్నను శబ్దముల కెల్లఁ బైవాలాను లన కేడియ
పుఃఘ జడ్డ లెల్లను బోవును వీనికి ములువగ విలువంపు లిలువడి పలు
వరుస కనుబొమ్మ క్రేవ వెనువెంటనఁగ మిన్ను నది యనుటకు మినునదన నింక
సంస్కృతమునఁ దెన్గు సముహూర్వనొప్పని తెఱఁగు లెఱింగింతుఁ దేటపడఁగ
ననిమిషనేలఁ తన నర్ణవకొడుకనఁ జనదు తొల్లిటివిధమ్మునఁ దగు నింక
సాముతమి యనంగఁ జదువుబాళి యనంగ సప్తమీతత్పురుషము యొప్పు
రహిఁ కెక్క వరుసమీఱఁగ సప్తవిధకర్మధారయములు దెల్పెదను వినుండు
తగువిశేషణము భేదక మనఁగను విశేష్యమ్ము భేద్య మన నెసఁగు నెటు లన
అరిధరుఁడు హరినా నలికాక్షుఁడు హరుం డనఁగ నామ్యుఁడు బ్రహ్మనాఁగఁబొసఁగు
గుణిపదముపయిఁగ గుణమున్న నవ్విశేషణముమీఁదినికార మణఁగుఁ గలుగు
నలువుగా నొకచోట నల్లనికలువనా నల్లకలువ యనఁ జల్లతావి
పచ్చనెల్లా యెఱ్ఱబంటు తెల్లకరినా సరవి మఱియుఁ గఱిచల్లడంబు
చలువగట్టన విశేషణపూర్వపదకర్మధారయం బగుచుఁ జెన్నారు మఱియు
నరయ నా యీ యేల యవల వర్ణాల్గూర్చుజాడలఁ గలుగును జడ్డ లొకట
రహింగ సూచించెద రలశషసహాలను నక్షరములు దక్క నది యెటులన
నాకాంత యక్కాంత యాకల్లి యిక్కల్లి యేయింతి యెయ్యింతి యిది యనంగ
నారాజు నాలక్ష్మి యాశౌరి యాషట్క మాసామి యాహరి యనఁదగు నింకఁ
గన నుదంతంబులౌ కర్మధారయముల కచ్చుపైఁ దగ టును లాగమము ల
వును విచ్చుటాకులు పోతుటేఁగలు తళ్కుటంపరలు గడుసుటనురు లనఁగ

నెసఁగు నద్దపుబిల్ల నిచ్చు నంబుజనేత్ర నాడించు నందాన నధికుఁ డనఁగఁ
దగు రేఫమీఁది యుత్వమ్ములకెల్ల వికల్పమ్ముగను టు వు గలిగియుండుఁ
జిగురుటాకనఁగను జిగురాకన వెదురుటాకనంగను వెదురాకన మఱి
యులరుటమ్ము లనంగ నలరమ్ము లన నిటు లనువొందఁగా నుదాహరణము లగు
నీక్రియఁ దుత్వంబు రాకను బొమ్మరి ల్లొప్పదరి ల్లనెడిరెండు పోలుచు నందు
నరయంగఁ బొదరుటి ల్లని చంద్రభానుచరిత్ర నొక్కెడ నుండె రీతిగ నిఁక
హల్లుపై నున్న నంత్యముకారమునకుఁ బునాదేశ మెచట నిత్యముగ వచ్చు
నిద్దంపుబరణినా నిగరంపుఁగెంపస సోయగపున్నవలా యనంగ
గాటపుసన్నపుగాఱ యనంగఁ జొక్కపుఁగమ్మ చొక్కపుంగమ్మ యనఁగ
సొబగొందు నిఁకఁ గొన్ని సుకవులు తెలియుఁడీ యదిమొదంతమ్ములై యలరు నచ్చ
తెనుఁగునుడుగుల రెండును మూఁడు నాలు గైదా తేడు నెనిమిది యక్షరముల
పయి సంస్కృతపదంబు పరఁగు లక్ష్యములింకఁ గఱకంఠుఁ డన వాఁడికాండములనఁ
గొమిరెవలుదకుచకుంభంబు లన నిడుదమధూళి కన వెడఁదశిర మనఁగ
నొగఁదాఁకవేయిమున్నూఱుదంతు లనంగ నఱువదివేలుదివ్యాబ్దము లన
నప్పెన్నుఁదావినవాదనం బును నాఁగఁ గటికిచీఁకటిదండికరమన నిఁకఁ
గనఁగఁ గకార మొక్కటి వెలిగాఁగఁ గచటతపవర్గపంచకము పయిని
నమరియుండిన నకారము బిందు వగు నది జశ్త్వంబుగాంచు నజ్జాడ వినుఁడు
క్రొన్ననుడికిఁ దెన్గునఁ గ్రొత్త యనునెడఁ గ్రొంజాయ క్రొందళ్కు క్రొంబఱ పనఁ
బరఁగు వకారంబు పై నున్న ద్విత్వంబు వచ్చి దాని కల క్రొవ్వాఁడి యనఁగ
నెగడు నిట్టుల మఱి నే యనునక్షరం బుచితార్థమును దెల్పుచుండు చోటఁ
బైవర్ణములకు ద్విత్వంబె కల్గి తనర్చు నెమ్మోము నెత్తావి నెన్నడ యనఁ
గనఁగ సంఖ్యావాచకముకారముపయుని దగువర్ణములకు ద్విత్వంబు వచ్చి
ముక్కన్ను ముచ్చిచ్చు ముత్త్రోవ మున్నూఱు ముప్పది ముమ్మొన మువ్వెలుఁ గన
నెసఁగును మఱియొక్కటిటులఁ బైవర్ణంబు ద్విత్వంబు గని డెబ్బదియనఁ బొల్పుఁ
దెలుఁగులఁ గెమ్ము చెమ్ము లరుణాఖ్యకుఁ జెల్లి పరఁగుచునుండును బాళి వినుఁడు
కెందామర లనంగఁ గెందలిరు లనంగఁ జెందమ్ము లనఁగను జెంగలు వనఁ
జేరను నడొకటి పెద్దయనుట కగుఁ జేరోలగం బనఁ జేరుర మనఁ
దనరారు భద్రదంతావళంబు లటంచుఁ గొఱలు శ్రీవృషకేఘోటకమ్ము

లనుచు నీరెంటిదాని గలపేళ్లు విశిష్టాన్వయము లనఁ జెలఁగు నింకఁ
గర్తృకర్మార్థము ల్గలిగిన క్రియలందు నిన యను ప్రత్యయం బెసఁగుచుండు
వచ్చినవాఁ డన నిచ్చినసొ మ్మన మెలఁత చెందిరముపామినకుచ మన
వనితలు పసుపురాచినమానికపుతాప నాఁగఁ బాడినచేరునాఁ దగు నిఁక
రూఢిగా రాజపీఠుం డన దొరబం టనంగ నీదారి నెసంగుఁ బేళ్లు
వహి విశేష్యము పూర్వపదముగాఁ గలకర్మధారయమాచుఁ జెన్నారుచుండుఁ
జలివేఁడి కనుఁగవ వెలిగప్పచందునా నీరెండుపేరులదారి నుడులు
పరఁగ విశేషణోభయపదకర్మధారయ మగుచుఁ జెలంగు రహోకి నెక్కఁ
బాఱెఁ గాకినలు పన బొగ్గుచాయ యనంగ సుద్దతెలుపు నాఁగ సారిది నిది యె
పుడు నుపమానము పూర్వపదమ్ముగాఁ గలకర్మధారయాఖ్యను దలిర్చు
నలువమీఱఁగ మగపులి యన రాచసింగ మన నీరెండు నామములు లెస్స
యూహింపఁగ నుపమానోత్తరపదకర్మధారయాహ్వయ మయి తనరుచుండు
నప్పయమంత్రి యన్నమరా జబ్బినాయఁడు వేంకటరాయ లనెడి
నామము లసంభావనాపూర్వపదకర్మధారయం బగుచుఁ బొల్పారుచుండు
నల సిగ్గుసొమ్మనఁ గొలువుపంట యనంగఁ జనువుధనంబునా జగతిలోన
నలువుగ నవధారణాపూర్వపదకర్మధారయం బగును వింతగఁ దగు నిఁక
నేకవద్భావి యనేకవద్భావి యన ద్విగుసమాసములు రెండగు నెటు లన
ముజ్జగం బిరువంక ముమ్మూఱు ముత్తోన ముక్కన్ను ముమ్మొన ముత్తర మన
నివి యెల్ల వరుసగా నేకవద్భావి ద్విగుసమాస మగును నిట్లెసఁగుచుండు
నలుదెస లైదు రేక లన ననేకవద్భావి ద్విగుసమాసపద్ధతిఁ దగు
ముఱు తెలుంగులలోపలను గనుపట్టిన తిగబహువ్రీహులు తేటపఱుతు
వేవెలుంగు నలువ వెడవిల్తుఁ డనుపేళ్లు ద్విపదబహువ్రీహివిధము లగుచుఁ
జెలఁగును జలికాఁక సెకకంటి యన బహుపదబహువ్రీహి నాఁ బరఁగుచుండు
మేలిమిజాళువాసేలువాఁ డన మతుబర్థబహువ్రీహి యై తగు మఱి
యరయ బహువ్రీహియందె యై యనునుడి కలవాఁ డనెడిచోటఁ గలిగియుండుఁ
దెల్లనిగొడుగును వెల్లనిటెక్కెము నై ధర్మజుం డొప్పె ననఁగ నింకఁ
దలిదండ్రు లన్నదమ్ములు బావమఱఁదులుఁ జిన్నపెద్ద లనెడిపేరు లెల్ల
నొగి నితరేతరయోగవద్ద్వంద్వసమాస మగుచు నొప్పు మఱియుఁ దోఁట
దొడ్డిగనులు తొత్తుదొడుకుబంటెనుఁగుగుఱ్ఱమెద్దు లనఁగ గొఱ్ఱమేఁక

బత్తెలనఁగఁ జెర్వుపాడిపంట లన *సమాహారద్వంద్వ మగుచు వెలయు
నారయంగ సముచ్చయద్వంద్వముల యుదంతములపైని నుకార మమరుచుండు
హరియును గిరియును నలరు నన్నట్టులు రమయును నుమయును నమరును రసఁ
దగు నర్థమునుగూర్చు ధర్మంబునొనరింపు మవనీతలంబున ననువహింనిఁ గ్రి
యాద్వంద్వసంబంధ మన్వాచయద్వంద్వ మనఁగ రాజిలు దీనియవల నింక
వాసిగాఁ దెలివిడి సేసెద నవ్యయీభావసమాసము ల్బాళిఁ గనుఁడు
కడు నిమ్మకాయంత కాసంత గోరంత యిసుమంత దోమంత యేనుఁగంత
చీమంత యన నివి నామపూర్వపదసమాస మగుచు నిట్లు మంతు కెక్కుఁ
గొనకొమ్మ తుదమ్రాను మునిమాపు నడురేయి రాయంచ కడసంజ రాచిలు కన
మునివ్రేళ్లు మీఁగాళ్లు ముంజేయి కొనఁగోరు క్రీఁగడు పనఁగ నీలాగు మఱియుఁ
గడకన్ను లోఁదొడ పెడతల యనఁగ నవ్యయపూర్వపదసమాసాఖ్యఁ దనరు
లుక్సమాసంబు నలుక్సమాసం బన రెండుదెఱంగుల నుండు వినుఁడి
యడవిపంది యనంగ మెడకుంకు మనఁ జేనిపని యన నీరుకో డనఁగ ముక్కు
పుడుక యనఁగఁ జెవిపోఁ గన నిన్నియు లుక్సమాస మగుచు రూఢి కెక్కు
నూరఁబంది యనంగ నోరఁగ్రొ వ్వనఁగ నలుక్సమాసాఖ్య పొల్పుగఁ దగు నిఁకఁ
దగఁ దెనుంగునఁ దద్ధితప్రత్యయాభిధ గలిగిన మతుబర్థములను గొన్ని
వివరింతుఁ బ్రత్యయా లవి కాఁడు గాఁ డాఁడు వాఁ డరి యీఁ డీఁడుల్ వహింగ నిండి
యిఁడి యన వరుసగా నెసఁగుచు నుండును వీనికి లక్ష్యము ల్వినుతుఁ దెలియ
నవలఁ గాఁ డనుప్రత్యయము వచ్చి నెఱవగకాఁ డనఁగ సొగసుకాఁ డనంగఁ
గుంటెనకాఁ డనఁ గోటుకాఁడన నీటుకాఁ డనఁ జేవాఁడికాఁ డనఁ దగుఁ
సంస్కృతపదముపైఁ జను నొక్కటను విటకాఁ డనంగను నయకాఁ డనంగ
నవలను మతుబర్థమందు గాఁడగు నందగాఁ డన నెఱపందెగాఁ డనంగఁ
గన్నగాఁ డన జూదగాఁ డన నిఁక మతుబర్థమునందు నాఁ డనెడిప్రత్య
యము వచ్చి తనరుఁ గోడిమెలాఁ డోరిమెలాఁడు పొన్నువల్వగలాఁడు వన్నెలాఁడు
నాఁగ మత్వర్థమం దాగతి వాఁ డనుప్రత్యయం బమరుచుఁ బసులవాఁడు
చంటివాఁ డెడవాఁడు వింటివాఁడు తుపాకివాఁ డీఁటివాఁ డన వఱలు జాతి
వాచకములు పాఱువాఁ డనఁ రాచవాఁ డనఁ గమ్మవాఁ డన నలరు నటుల
నవల నరియను ప్రత్యయము వ చ్చొఱపరి నేర్పరి బాగరి యోర్పరి యనఁ

* సమాహారోదాహరణములయం దవశ్యకర్తవ్యమగు నేకవద్భావము చేయఁబడలేదు.

జూపరి మనసరి జూదరి లావరి తీర్పరి యనఁగ వర్తిల్లు నింకఁ
గనఁగొన్నినుడుల నీఁడనుప్రత్యయ మ్మొంది గుణమును బొసయుఁగులముఁదెలుపుఁ
గపటీఁడు నాఁగను గన్నడీఁ డనఁగ సాలీఁడనఁ దనరు నీజాడను మఱి
వహిఁగల్గుట కీఁడను ప్రత్యయమొంది కట్టీఁడి వెరవిఁడి యన నడరు మఱియుఁ
గఁడు లేని దనుట కొక్కెడ నీఁడిప్రత్యయం బది వచ్చి ముక్కిఁడి యనఁ దగు మఱి
యిండి యిఁడియను నీరెంటుప్రత్యయములుఁ బసి యనునుడికడఁ బొసఁగి లెస్స
ధర్మివాచకమయి తనరారును బసిండి నాఁగను బసిఁడి యనంగ నెలయు
వరుస నింకఁ దిజంతవాచకరీతులు తెనుఁగునఁ దగునట్లు తేటపఱుతు
రహిఁగ నతీతమౌ రాతిరిప్రొద్దు వెన్నటిజాము లవిరెండు గానియట్టి
గతకాలమం దెల్లఁ గలుగు లజ్జు మఱియు గతకాలమం దెల్లఁ గలుగు లుజ్జు
కడుఁ దా నెఱుంగనికాలమునం దెల్లఁ గలుగును లిట్టు పొంకముగ నవల
వానలు గలిగిన వసుధ ఫలించు నా నిదియె లృజర్థమె యొసఁగుచుండు
గనుఁగొన రాఁగలకాలంబునం దెల్లఁ లృట్టగు రాఁగలరెండుజాము*
లవిగాక తగు భవిష్యత్కాలమునం దెల్ల వఱలును లు ట్టింకో వర్తమాన
కాలమునం దెల్లఁ గలుగు లట్టు మఱి యాశీర్వాదమునఁ లిజ్జు చెలఁగు మఱియు
నరయ విధినిమంత్రణామంత్రణాధీష్టసంప్రార్థనప్రశ్నసరణి లిజ్జు
దనరు నెట్లనఁ జేయఁదగినకార్యం బెఱింగించుట విధిగ రాణించు నవలఁ
బూనిక నియమించుటే నిమంత్రణ మగు నదె నీమదికి వచ్చినటుల నడుచు
కొమ్మన నామంత్రణ మ్మగు సత్కారపూర్వకవ్యాపారము తగధీష్ట
మడుగుట ప్రార్థనం బగు నొరుని దెలియ నడుగుట సంప్రశ్న మగును మఱియుఁ
గనఁగ నాశీరర్థమునను విధ్యర్థమ్ము నను లోట్టు వఱలు నె ట్లనినఁ గవులు
వీనికి లక్ష్యము ల్వే ర్వేఱ వినుఁ డింక భూతార్థ మగు లేమిఁబోయె ననఁగ
భాగ్యంబు మీఁదను బ్రబలనున్న దన భావ్యర్థమౌ ననుచున్న దనఁగ వర్త
మానార్థ మగు లోకమాత నన్ బ్రోవుత మనఁగ నాశీరర్థ మయ్యె మఱియుఁ
దెనుఁగున నాశీర్వచనరీతి యెయ్యెడఁ గావుతఁ బ్రోవుతఁ గాతన నగు
నావెన్నుని దయ మేల్గావుతఁ బ్రోవుతఁ గరుణ నన్రక్షించుఁగాత శుభము
లాయెడు నా రమ్ము చేయుము లె మ్మన్న విధ్యర్థ మయ్యె నివ్విధము లింక
నొరునిఁ జెప్పుఁ బ్రథమపురుష మెదిరివానిఁ దప్పక చెప్ప మధ్యమపురుషము

* రాఁగలరెండుజాములు=రాఁగలరాత్రి రెండుజాములు.

తనకుఁ జెప్పుకొను నుత్తమపురుష మివి యేకవచనబహువచనవిధములను
సత్ప్రకృతులందు నెసంగుచునుండు నెచ్చటను బ్రథమపురుషమున కేక
వచనమ్మునకు బహువచనమ్మున కరయ భూతార్థమందు నొప్పు నెను నిరియు
మొగి మధ్యమపురుషంబున కితివి యితిరి పరఁగు నయ్యుత్తమపురుషమున కి
తిని ఇతిమి తగఁ జెందును బ్రత్యయంబులు వీనికి లక్ష్యము లివ్విస్తరింతు
కనుఁడు చేసెను జేసి రనఁగఁ జేసితివి చేసితిరి యనంగఁ జేసితిని జేసి
తిమి యన నిటులు వర్తిల్లు భవిష్యదర్థమునఁ బ్రథమపురుషమున కేక
బహువచనముల కెప్పట్టుల నునునురు చను మధ్యమపురుషమునకు దువుదు
రమరు నుత్తమపురుషమునకు దును దుము దనరుఁ జేయును జేతురనఁగ మధ్య
మపురుషమునకు నమరుఁ జేయుదువు సేయుదురు నాఁగ నుత్తమపురుషమునకుఁ
దనరుచుండును జేయుదును జేయుదుము నాఁగ వరుస నింకఁ బ్రథమపురుషమునకు
వర్తమానార్థైకవచనబహువచనముల నెడి నెదరు నై పలికెడిఁ బలి
కెదరన నిట్లు రాగిలు మధ్యమపురుషమునకు దవు దరును దనరుఁ బలికె
దవు పల్కెదరన నుత్తమపురుషమునకు దను దము నగుఁ బల్కెదను బలికెద
మన నిట్లు కాలత్రయప్రసంగోక్తులవలనఁ గ్రియల్ దగు వరుస నింక
బాళిగాఁ దెలిపెదఁ బ్రథమపురుషమున కల్లభూతభవిష్యదర్థములనె
యరయ స్థావరతిర్యగ్ప్రాణివాచకపదములందలి యేకవచనబహువ
చనము లొక్క విధంబె వనము పెరిఁగెను వనమ్ములు పెరిఁగె ననఁగ హయంబు
బలిసెను హయములు బలియును నాఁగను లక్ష్యము లిట్లు చెలంగు నవల
సరవిగా మానవస్థావరతిర్యగ్ప్రాణు లర్థంబులై యమరు నెడల
నూహింపఁ బ్రకృతిపై నున్న యనెడుమాటపయిని బ్రత్యయములు పరఁగుచుండుఁ
గన వర్తమానార్థమున నేకవచనబహువచనములను దియు వియు ననఁగ
సిరి యగుచున్నది సిరు లగుచున్నవి యనఁగ నీలాగున నమరు నెచటఁ
బురుషులఁ జెప్పునప్పుడే యాఁ డనఁగ వచ్చి ముని పల్కుచున్నాఁడ ననఁగ నల్ల
యున్న యన్మాటపై నొప్పు నా ర్బహుతను ధీరులు పలుకుచున్నా రనంగఁ
దెలియ నింక నెడి నెదులు వచ్చు నన్నింటఁ బ్రభువు పల్కెడిఁ జెట్టు పండెడెలుఁగు
మెలఁగెడి వలువ కదలెఁడు నాఁ బ్రథమైకవచనముల్ దనరు నివ్వరుసతోన
నవల నప్రాగభావార్థంబులైనట్టి క్రియల నదు వనుప్రత్యయము వచ్చి

తగు నిప్పుడు కుజంబు నెగడకు మదకరి బెగడకు చెలి సాధుఁ బొగడ
గనఁగ విందురు కందు రనుటకుం ద్రుప్పు వచ్చి విండ్రు కండ్రన నిట్లు వెల
లఘ్వాదు లైన చలస్ఫురవరచరప్రముఖములౌ క్రియాపదములందె
యిత్వ మేర్పడక నొక్కెడల నడంగు నట్టులుగాఁగ నిలిచిన నిలుచు వినుఁడు
చలియించెను జలించె స్ఫురియించెను స్ఫురించె వరియించెను వరించె వహిఁ జరించెఁ
జరియించెను ధరించె ధరియించె నన నొప్పు నిటువలె మఱికొన్ని యెఱుఁగఁదగును
గణియించెను గణించె ఘటియించెను ఘటించె హరియించెను హరించె ననఁగ నింకఁ
జూచెనే ననుటకుఁ జూచుడు నాఁగను వచ్చెనే ననుటకు వచ్చుడు నన
మెచ్చెనే ననుటకు మెచ్చుడు సనిన లిజర్థక్రియ లగుచు నలరు నవలఁ
బ్రైకొంటి కొకక్రియ వెట్టెడిచో నాది నిలుపక కడపటను నిలుపఁదగు
నటులుగాక నడుమ నునురింపఁ దగదుష్ట్ర దొరకెను గజఘటల్ దొరకె హరులు
కరిఘట లుత్తరగము ల్దొరకె ననుట యొప్పుఁ గరిఘట లబ్బెను దురగము లన
రా దింకఁ దుదియకారమున కెత్వము లేదు క్రియలపట్టుల నెత్వమయి తనర్చు
నెద్దు పర్వెత్తిపోయెను నాఁగ బంటు పనివినియె నా నిట్లు నెగడు మఱియు
నూఁయొల పయ్యెద తొయెతులనడిమి యెత్వమునకు యత్వ మేత్వమునగుఁ
జాయకుఁ బాయకు లోయకు ననుపట్టులం దెత్వ మమరక యత్వ మగును
సరవి సముచ్చయశబ్దాంతములఁ గ్రియ సమరింప బహువచనముగఁ దనరు
నేకవచనముగా నెసఁగదు వినుఁ డింక శ్రీశుండు హరియు వచ్చి రన మఱియుఁ
గమలజుం డింద్రుండుఁ గార్తికేయుఁడు వచ్చి రనఁగఁ జెల్లును వచ్చె ననఁ దగ దిఁక
వేపోఁక లనుటకు వేయిపోఁకనఁ జెల్లు జాత్యైకరచనాఖ్యసరణి నిట్లు
చిగురాకు గలయ మొల్చె నటంచు నాసుక్త మాల్యదఁ బెద్దనామాత్యుఁ డనియె
నవల నాచారార్థమందలి క్త్వప్రత్యయాంతంబులకును బర్యాయపదము
నెఱఁగింతుఁ దెలియుఁడీ యిలకుఁ గోకగుచున్న సంద్రంబనఁగ ని ల్లెసంగుచుండు
నింక స్వార్థములందు హేత్వర్థములయందుఁ గలుగుణిచ్చులయర్థములు వచింతు
నవి యెట్లన వినుండు వివరంబు మీఱ నింపుదు రింతు రనఁగ నొప్పును బహుతను
భువి భక్తులు గణియింపుదురు కీర్తింతురు హరిగుణము లనంగ స్వార్థణిచ్చు
కన దీని కేకవచనమున కింపు నించును వచ్చు టెఱిఁగింతుఁ గనుఁడు తెలియ
ఘనుఁ డెఱిఁగింపునా జనుఁ డెఱిఁగించునా లక్ష్యము లిట్లు చెలంగు నవల
నూహింపఁ బనిచేయుచుండెడు నరుని జేయింపుచున్నాఁ డని యిటులు చెప్పు

మాటయె యలహేతుమణ్ణిజర్థంబునఁ బరఁగుచునుండు నిప్పగిది మఱియుఁ
దద్ధాతుమణ్ణిజర్థంబునఁ దముగల్గి యిప్పింత మనఁగ నిల్లొసఁగుచుండు
నొగి స్వార్థణిచ్చునన్దుము గల్గి కాలత్రయమున నిత్తు మనంగ నమరుచుండు
నవల యజంతార్థ మతిశయమున నేని మాటిమాటికి నేని తేటగాఁగ
సూచించు నతఁడన సొరిది మీఱఁగ నిట్లు లక్ష్యంబు లెస్స చెలంగు నింక
దొరఁకొన నామధాతుప్రక్రియార్థము తనయుండు కావలె ననుచు నిచ్ఛ
గుంచుట యన్నట్టు లింక క్యజర్థము కృష్ణునివలె నాచరించుచున్న
వాఁడన నిట్లింక వహిఁగ నాఖ్యానార్థ మిలను సత్యమ్ముగఁ బలుకు ననుమె
దలయిననుడువులై తగునింక భావకర్త్రార్థము దెలిపెద నగుట యనఁగఁ
బ్రభువుచేత నొసంగఁబడుట యనఁగ నిట్టి నుడులు లక్ష్యమ్ములై యడరు నవ్వలఁ
బ్రార్థనం బగుచోటఁ బ్రశ్నంబు దిశ సంశయంబు దిక్కున నిర్ణయంబుపట్ల
నెత్వము నొత్వము నౌత్వము వరుసగా నలరు దీనికి లక్ష్యములు వినుండు
వనితరావే యన వానలు గలవేమొ నాఁగ నీవో యతండో గణింపఁ
జెలియ నీవేచుమీ చేరనౌనన నింక నందిందు నెందను నట్టి నుడులు
నటు నిటు నెటు లన నమరు నౌ నటుఁజూతు నిటుఁబిల్తు నెటుఁబోయెఁబటమనఁదగ
నటవలెఁ గాదని యిటనాడెడినెలంత యటఁబాడెడి ననంగ నమర నింకఁ
గ్రియలు విభక్తు లవ్యయములు సంస్కృతపదము లైన నొకచోఁ బరిఢవిల్లుఁ
దెనుఁగున "మాధవం మనసా భజంతి సంతత" మనినట్టుల "దరరథాంగ
పాణియుగ్మాయ తుభ్యం నమో" యన నిట్లు "దహనబింబాధరస్తనభరేషు"
నా వహి మఱియు "సద్ధావాగ్విబుధ" మనిన ట్లనువాదాన నటులు గాక
భవతి దదాతి బిభర్తి భాతి చరంతి గిరతి శేతే యను క్రియలు చొరవు
రామః పయోధరం గ్రామేణ సర్వస్య యనెడువిభక్తులు నునుపఁ గావు
కృత్వా హసిత్వా పరిత్యజ్య నాఁగ క్త్వాంతల్యబంతావ్యయాల్ తగవు కృతుల
శేసి గరీయాన్ వరీయా ననెడి యీయసున్ ప్రత్యయాంతము ల్చొరవు తుదల
నెన్నంగ దత్తవాన్ కృతవా ననెడి క్తవతుప్రత్యయాంతాల్ కృతులను జొరవు
పేచివా నేయివా సూచివా ననుక్వసుప్రత్యయాంతంబు లేపట్లఁ జొరవు
రంతు మకర్తు మస్రంకార మను తుమున్ ణములంతములగు శబ్దములు గూడ
వపిచ నహీవతు లనునవ్యయపదము లొనర విటులఁ దెనుంగునకు మఱియుఁ
జేయఁదగినదినా నీయఁదగినదినా నమరు తవ్యప్రత్యయార్థము లయి

యవల శతృప్రత్యయార్థముగలవేళ్లు వర్తమానార్థాన వఱలు వినుఁడి
యొలనాఁగ వీణవాయించుచుఘనులఁ బిల్చుచుమెచ్చుచుఁ గనుంగొనుచు ననునీతఁ
జెలి నాథుఁ బిల్వవచ్చె ననఁ బిల్వ ననుశబ్దము తుమున్నంతమై యమరు నింక
దనుజుతమ్ముని శాశ్వతముగ నిల్పెను రాముఁ డనఁగ శాశ్వతముగ ననుపదము క్రి
యావిశేషణమయి యలరును మఱి విధేయవిశేషణము తెల్పెద వినుఁడు పయి
రాముండు సుగుణాభిరాముం డనుచు విశేష్యము ముందుఁగాఁ జెప్పి యలవిశేష
ణము పైని నిట్టుల నమరింపఁగా విధేయవిశేషణం బనఁగ వఱలు నిఁక
నావల క్త్వాప్రత్యయార్థపదాల్ వినుం డాసించి పిలిపించి యాడి యలిగి
చేసి చూచి వరించి డాసి నా నివి యెల్ల క్త్వాప్రత్యయార్థమై తనరు మఱియుఁ
బ్రణుతించి విరచించి పరిభవించి యన ల్యప్ప్రత్యయార్థములయి పరఁగు నింకఁ
బడెఁ బఱిచెను బెట్టెఁ బా టనుశబ్దముల్ సంస్కృతపదముపై సంఘటింపఁ
జనును సంకటపడె సంతోషపఱిచెను బాధపెట్టెను దుఃఖపాటు సడలె
ననఁ బ్రియమును భయము నను నుడుల్ రెండుసున్నతోఁగూడిమెచ్చుగఁ బ్రియంప
డె భయంపడె ననఁ బాటిలు నివ్విధమ్మునఁ గొదవపదములు పేర్కొనఁదగ దిఁకఁ
గనుఁగొనఁ గనిన వినిన యనియెడి పలుకులకెల్ల నెఱిఁగింతుఁ గుఱుచమీఁది
యినపదంబుమొదలి యిత్వంబు చెడి పొల్లయై వాఁ డనుటకు నాఁ డనుచుఁగూర్చి
పలుకనౌ నెటులనఁ దెలియుఁ డిదియె కనినాఁ డనఁ దగదు కన్నాఁ డనంగ
విన్నాఁడనంగను వెలయు నిట్టివి జడ్డలై యున్న వాఁడన నమరుచుండుఁ
గన్నవాఁ డనఁగను విన్నవాఁ డనఁగ నీవగలను జెప్పఁగావలయు నాతఁ
డట్టివాఁ డిట్టువాఁ డెట్టివాఁ డౌట కౌ నట్టెఁడు నిట్టెఁడు నెట్టెఁ డనఁగఁ
బరఁగు నింకఁ గృదంతభావార్థకీతులు తెలుఁగునఁ గొన్నింటిఁ దెలుపుదుఁ దగఁ
దలఁపు వలపు చూపు సోల పనుశబ్దము లుప్రత్యయాంతత నొప్పు చుండు
తలఁకుడు తిరుగుడు నలుకుడు పొదుగుడు నన నుడుప్రత్యయమై చెలంగుఁ
దెలియుట కలఁచుట తలఁచుట యనెడిపదమ్ము లుటప్రత్యయమ్మయితగు
రహి తోఁపడము కొసరడము కోరడమన నలయడముప్రత్యయ మగుచుఁ జనుఁ
గన్నెఱికము రాయమన్నెఱికము కడుఁ బెద్దఱికము నిఱుపేదఱికము
పెఱరాచఱికము కమ్మఱికము ననుపేరు లివి ఱికప్రత్యయ మవుచుఁ దనరుఁ
గోఁత వ్రాఁతయుఁ జేఁత మ్రోఁత యనునుడులు తప్రత్యయమ్మయి తగుఁ నలయిక
పొందిక యచ్చిక పోలిక కోరిక యనఁగ నికప్రత్యయ మయి తనరుఁ

గనుకలి వినుకలి యనఁ గలిప్రత్యయాఖ్య నెసఁగుచుండును వినికి యునికి
యనఁగ నికిప్రత్యయాంతత తగు నింకఁ గలుగుట యనుటకుఁ దెలియఁబఱుతు
బలిమి మాలిమి కూర్మి కలిమి పోఁడిమి తాల్మి యన నిమిప్రత్యయమై తనర్చుఁ
దలఁప నభావార్థముల నమిప్రత్యయములు వచ్చి తగు శబ్దములను గొన్ని
తెలిపెద సంజ్ఞగాఁ దలఁపమి, చేయమి, వినమి, కనమి యన వెలయు నింక,
కిప్రత్యయ మగు దుక్కిగున నొక్కట లోభితనము పెద్దతనంబు చెనఁటితనము
నెఱతనమును గ్రామణితనము పందతన మనఁ దనప్రత్యయమయి తనరు
నలుగుట కలుకన, నిలక మునుక పోక యూఁకన కప్రత్యయ మగుచుఁ బోలు
పొందును నిలుకడ పోకడ యనఁ గడప్రత్యయం బగును విఱుగడ పన్ను
గడ తేరుగడ దిద్దుగడ యనంగను గడప్రత్యయ మగుచుఁ గన్పట్టు నింకఁ
గనుటకుఁ గంటయు వినుటకు వింటయుఁ దినుటకుఁ దింటయుఁ దెగి కొనుటకుఁ
గొంటయు ననుటకు నంటయు నన నుటప్రత్యయంబులు వచ్చి పరఁగు నవలఁ
దలఁపఁ బునలకుఁ జుటలు వచ్చి ప్రోపునకుం బ్రోచుటయనంగఁ గొఱలుచుండు
నింపు నిం చనియెడి యిట్టిషష్ఠులమీఁద నొక్కొక యెడ నుట లుండెనేని
అదియెల్ల భావార్థపదము లనుచుఁ దెనుంగునఁ దగుఁ గోపింపు టనఁగ మఱియుఁ
గోపించుట యనంగఁ గాపింపుట యనంగఁ గాపించు టనఁగఁ జొక్కనగు నింక
రాగిల్లు విలసిల్లు రంజిల్లు సనుచోట భావార్థమున నుటప్రత్యయ మయి
రాగిల్లుట యనంగ రంజిల్లు టన విలసిల్లుట యనఁగను జెల్లు నవల
నేర్పుచే నింకఁ గొన్ని విశేషములు లెస్స దెలిపెదఁ గవులెల్లఁ దెలిసికొనుఁడు
కాకుసంబోధనకర్మధారయముల నవ్యయాల నచేతనముపయినిఁ బ్ర
థమలపయి కచటతపలకు గసడదవలు వికల్పమ్ముగ వచ్చు నవల
లలి నుదంతక్రియలపయి కచటతపల్ గసడదవ లగు వికల్పమునను
మొకమోట మిటు సెల్లునె కనంగ నృహరి, యూనె గపటపువగలు జగదగణ్య
నీచెప్పిననుడి శౌరీ చాలు బుధులకు నీసేసినదియె కృష్ణా సనుమఁగ
నుపకృతిసేయునై నపురాణవిగ్రహ విబుధులుపొగడ మీఱుబరమాత్మ (?)
నుతియింతు హరివిగాన తమి మనుపు దేవనది నీకు సుతయు గానఁ దగెశార్ఙ్గి
యనవొప్పు నిటఁ దొల్లిఘనులు చెప్పినప్రయోగములు వీనికిఁ దెల్పు దమరవినుఁడు
ప్రబలు నుద్యోగపర్వమునఁ గాకువున కాదేశంబురానిది తెలిపెద నివె
యవల "నీచెప్పిన" యనెడికందమ్మున నేచక్కఁ గనువాఁడనే యనఁ దగె

కర్ణపర్వమున వికల్పముచేత సంబోధన కాదేశము రహిఁ రాక
తనరును "మాతండ్రి" యనెడుకందమున "నికృష్టా తునిమె" దని యెసఁగె మఱియు
వరుస నుద్యోగపర్వమున నాదేశ మవ్యయపదమ్ముపయి రాకయె తగుటకు
"ధృతరాష్ట్రుఁ" డనెడి మత్తేభను "గానతగం బొందె" ననుచు నీగతి చెలంగు
నవ్విరాటమ్ములో నాదేశ మది యచేతనపుద్వితీయకుఁ దనరు వినుఁడు
మఱి "భవదాజ్ఞ" యన్నత్తేభఁ 'జిక్కువడంజేయదె' యటంచు రంజిలు నిఁకఁ
గర్ణపర్వమున నొక్కట "నృపుండునుభీష్ముఁ" డనెడిచంపకమాలికందు 'మత్స్య
నాథుపసులఁబట్టెనా' యనుషష్ఠ్యర్థమునను జత్వముగా తనరు నవల
మును కర్మధారయమునకు నాదేశ మచేతనమునకు వచ్చినది యిటులఁ
'దెగి' యనుదాన 'నొండుగడకుఁబోవకుం' డని కర్ణపర్వమందునఁ దనర్చెఁ
గడు విరాటమున నాకర్మధారయమున నాదేశ మొకచోట లే దనుటకు
"నకుటిలుం" డనెడి చంపకమాలికను 'గుంతి ముద్దుసేయుకొడుక' న్పొలిచె నవలఁ
దనర నచేతనమునకు నాదేశను రానియందునకు విరాటమునఁ దృ
తీయార్థమునను వర్తిల్లుచునుండెను "నాపతిగంధర్వుచేపడి" యనఁ
బరఁగ నచేతన ప్రథమ కాదేశంబు రానిది మనుచరిత్రను గణింప
"నీచనుదోయి" యనియెడి యుత్పలమాలికను 'వయశ్శ్రీచన' నని చెలంగె
రహిఁగ నచేతన ప్రథమ కాదేశ మొప్పునిది కవులషష్ఠమున "నుచితమె
దీనిమే" ననెడిపద్దెముతుద "నలపుష్పదామకంబుచెలికిదాపె" ననుచుఁ
దీరమ్యె నింక ద్వితీయ కాదేశంబు వచ్చుట కుద్యోగపర్వమందు
"నావిభురాజ్యశ్రీవాలి" యనఁబొల్చె వెలయుహారిశ్చంద్రనలచరిత్ర
యందచేతనముల నాదేశ మాకర్మధారయార్థంబునఁ దగె నిదె "పలు
పగతురగను" లని పలుకుటకుఁ "బలువగతురగము" లనిపల్కఁబడె శ్లేష
నలరు హారిశ్చంద్రనలకథ నింక నాంతపదను మీఁద జత్వమ్ము రాక
సత్వంబు వచ్చిన జాడఁ జూడుఁ డిదె 'సారంగాహితమను సంపెంగనఁ దగ
'నతనుబలం' బనునట్టి కందమునందు నింకఁ గొన్ని తెఱంగు లేర్పరింతుఁ
దొలుత హారిశ్చంద్రనలచరిత్రను మూర్తి 'తరలక' యనెడికందంబునందు
దరియించు చనెడినాంతపదముమీఁది 'బల్వల' యనుబమున జత్వంబువచ్చి
యఱసున్నలేకయె యలరె శ్లేష నవల వెలయంగఁ దత్తథ వెండి మిగుల
'మర్యాద' యనుగీతి మఱియట్లు జత్వ మలరి సున్నలేక కుల యనుకుత్వ

మునకు గుత్వమ్ము వచ్చును శ్లేష దాన రాజుల్ లసద్ధృతిని రాజుల్లసదురు
ధృతినని శ్లేషగఁ 'జతురబ్ధి'యనెడు మత్తేభ సంధి తగఁ బొందించె నింక
నుభయసత్త్వవిమిత్రుఁ డుద్యోగమునఁ 'గల్పకంబు గరము వేడ్కగ' నని చంప
కమునఁ బ్రాసంబు గకారంబుగాఁ జెప్పె 'సారకర' మనుకకారమునకు
జశ్త్వంబు వచ్చి యచ్చట సున్న లేకుండ "ధృతరాష్ట్రుఁ" డనెడి మత్తేభమందు
'వేగ తెగంబాఱి' నాఁగ నిచ్చోటను గలుగుజశ్త్వమ్ము వికల్పతఁ దగు
మొనసి యుద్యోగమ్మునను "జగమ్ములనెల్ల"డనెడిచంపకమాలికను గకార
మగుటసమునను 'నెంతగుమతులైన' నంచును జశ్త్వముకుకారమున నిడె మఱి
వినుఁ డచేతనపదమ్మునకు ద్వితీయార్థమునఁ దగునాదేశము గలిగినది
శాకుంతలమ్మున శార్దూల 'నావాలుఁగనుదోయి' యనుపద్యమునను బ్రాస
మునను 'యాహావుట్టగనుపింపదే యిత్తు ధన్వి'నకని యిట్లు దనరె మఱియు
"ఒకనిమిష"మను చంపకమాలికందు 'పొమ్మొకవని' విధ్యర్థమునఁ జెలంగుఁ
జేతనపదమున కాతఱి జశ్త్వ మొదలి యుద్ధకాండమందులఁ దలిర్చె
వెలయురాఘవపాండవీయమున నచేతనద్వితీయ ప్రథమ నడచుపట్ల
దాని కాదేశంబు రానివిధమునకుఁ జెప్పెదను 'దదంఘ్రిచేర్పు' మనుచుఁ
దనరు నీలాగునఁ దత్త్వావ్యమున మఱి ప్రథమార్థచేతనపదమునందు
జశ్త్వంబురాక పౌసంగునందుకు గణింప 'సముదాటో పారి పంక్తిరథుఁ' డ
టంచు 'నాపట్టణ' మనుకందమునఁ బొల్చె 'నగరిపురమతల్లి'నా 'వెలయున
ఖిలభువనము' లనునలగీతమున నచేతనమునకుఁ బ్రథమార్థమయిన యెడ
రహింగ నాదేశంబు రాకుండె మఱి యచేతనమున కాకర్త్రధారయమునఁ
బ్రబలు నాదేశంబురాక కన్పట్టెను "బుడమిఱేఁడీరీతిఁగడఁ"గి యనెడి
తత్సీసమందునఁ "దనరు నొక్కపురాణముని దంపతు"లటంచుఁ దనరుదాన
'నన్నగరంబున' ననుచోటఁ బ్రథమమ్మై కరముజశ్త్వముగాంచి గరమునఁ దగె
దెలియ నలరు 'ద్రోవదివరలీల'యనుచోఁ గ్రియపయినుడి జశ్త్వమయి తగె మఱి
సరసపుమాటలఁ జంద్రమౌళికవి రచనఘటించిన హరిశ్చంద్రకథను
ధోరణి గ "నకటాచేరెఁడునేలకు" ననెడిమత్తేభ నాలవపదమున
'రాజుకుమారుఁడ' న్రాజిల్లెఁ జేతనముగుపదమునకు షష్ఠ్యర్థమునను
రహింగ నాదేశంబు రాక యీరీతులఁ గృతులందుఁ జెల్లు నొక్కెడలఁ గనుక
యొచట నేయర్థమందె ట్లుండె నట్టులె రచియింపఁగావలె రసికుల కిఁకఁ

బదము మొదల గిత్వ మొదవి గీములు గిందు లనుచు నుండని యెడఁ దెనుఁగుఁగబ్బ
ముల నొక్కయెడఁ బలుకులు జంటగాఁ గూర్చి నుడువుచో రెండవనుడుగు మొదలి
వ్రాయికి గిత్వంబు వచ్చి పులి గిలి నా నిల్లు గిల్లన నిట్టు లెసఁగు నింక
నక్కరములు గొన్ని యమరంగఁ బల్కుచోట గకారము వకార మగుచు నొప్పు
నురుగు నురువు నాఁగ ను మఱి తెల్గున ద్విరుక్తులు విండ్రు మినమిన తళతళ యన
వహి నింకఁ దద్భవపదములౌ సచజలు తలకట్ల నమరు నెత్వములు పొసఁగ
వ్రాక్కసజ్జపదంబు దక్క సా*వాసము సాము సంబర మనఁ జందు చాయ
చక్కరమన జాము జడ జలంగ యన నీజాడలు గానట్టి సచజలెల్ల
నెత్వమ్ము లౌనవి యెఱిఁగింతు సెక సేస చెఱకు చెలువ జెట్టి జెత్తి యనఁగఁ
గనఁగ నావలఁ దెనుంగున ణకారమ్ములు తెలిపెదఁ గొన్నింటిఁ దెలియుఁ డిటులఁ
బణఁతి యురువణించి వణఁకి యణఁకువ నాఁగణఁక యణఁగు జాణ మునిఁగియనఁగఁ
బోణిమి, మణుఁగు, పూఁబోణి, పణ్యారము, పుణించి, బెణఁకెనాఁబరఁగువరుసఁ
గాఁ బదునాల్గు. నీకరణి పేర్లెందులే వివి డకారమ్ములై యెసఁగు నొకటఁ
బడఁతి, యురువడించి, వడఁకి, యడఁకువనాఁ, గడఁక, యడఁగి, జాడ*ముడిఁగి నాఁగ
నింక శకారమ్ము లెఱిఁగింతు శేబాసనుండి యెత్త్వాత్వతఁ దనరు వినుఁడి
శింగాణి శిరి శేలు శివిరి శేమంతి శేకరించెను శేరు శీదరంబు
శిరి శింగణావత్తి శిరిమిడిశితరటు శిరాజి శేమంబు శేరబడు లనఁగ
శాబాసనఁగ నిట్టిశబ్దములు పదునాల్గు †తెలుఁగునను శకారములగు నవల
మొదలను నడుమను దుది శకారము లున్న సంస్కృతశబ్దా లెసంగుఁ గొన్ని
శాలాశిఫాశేషశమశంఖశుభశుక్ర శీతశిలాశుచిశివ లనంగ
శలశక్రశమిశీలశర్మశంపాశ్వేతశయశాలిశరశర్వశౌరు లనఁగ
శ్యామాశిఖాశిఖిశ్లాఘాశిరశ్శ్రితశాబశయ్యాశ్లక్ష్ణశక్తు లనఁగ
శిక్యశకృచ్ఛిష్టశిష్టశుభ్రశ్రోత్రశుక్లశ్వఃఖశ్రీవశ్శ్రుతు లనంగ
శ్రద్ధాశ్లాఘాశచీశ్యేనశంకాశంకుశార్ఙ్గశిశుశ్మశ్రుశంభు లనఁగ
శూలిశోణశ్రావ్యశుద్ధిశూకశ్లేషశీఘ్రశాణాశ్రితశ్రీ లనంగ
శాంతశుక్తిశయనశరణశబలశపథశమనశకలశతఘ్ని లనఁగ

---

* జాణయను నర్థమున నిది జాడయని యగపడ లేదు.

† శింగాణి మొదలు పదునాల్గుశబ్దములును తెనుఁగున శకారము లని కలదు. ఇప్పుడు సకారముగా వాడఁబడుచున్నవి.

శంకరశేముషీశైవాలశాలూరశేఖరశర్కరాశిఖరము లన
నాశరకేశవకౌశికదాశార్హ పేశలకౌశలపిశితము లన
దశమాశనమశకక్రశిమదశార్ణాభ్రశిమనిశీథలశునశిశిరము లన
నశ్రాంతసంశయవిశ్రామకుశలప్రశస్తవిశేషవిశాలము లన
నీశానదేశికవేశంతనాశకకశ్మలకూశ్మాండకశ్యపు లన
నాశ్చర్యనిశ్చయపాశ్చాత్యపశ్చిమశశకకృశానువిశదము లనఁగ
నైశ్వర్యవిశ్వాసశాశ్వతదశనవిశిష్టకిశోరనిశితము లనఁగ
నాశుగోశీరశుగాశంసువిశిఖవిశాఖకశేరునిశాంతము లన
వశవశావేశ్యాంశువంశదంశీరాశికాశకాశీకోశదేశము లన
బాలిశకర్కశాపభ్రంశసదృశాపదేశాశ్రయాశప్రదేశము లన
దాశకశాప్రాంశువేశదిశాపాశకుశనిరాశాదశాకోశము లనఁ
గీశపేశిప్రశ్నలేశాశువేశ్మాశ్మదృశ్యవాంశీపాంశువైశ్య లనఁగ
నాదేశకులిశపలాశనివేశసదేశప్రకాశనిస్త్రింశము లన
నీక సకారమ్ముల నెసఁగును గొన్ని శబ్దమ్ములు దాససంత్రాసచమస
సీమాంతసీతులసీప్రసూతిస్వసాలసితవిహాయసోల్లసకిలాస
రాసలాసవికాసమాసరవాసరఘూసరకేసరకాసరబిస
సితనాసికాసేకసిక్తబృసీస్మేరభసలవైసారిణప్రసవసస్య
ఘసనమాంసలహంసభసితసితాసుతవిస్మయస్మయసీధుఘస్మరసుమ
వసనసునాసీరవాసవసిస్ఠాసివాసనాభ్యాసవిలాసము లనఁ 900
దెనుఁగునను అకారమునకు ద్విత్వముగల్గు పేరులు తగుఁ గొన్ని పిట్ట లెట్ట
లట్టులు వెట్టులు కొట్టలు తొట్టలు బట్టలు జెట్టులు గుట్టము లన
జిట్టులు జట్టులు కుట్టలు మొట్టలు కట్టలు కుట్టులు మట్టు లనఁగ
నట్టావు లిట్టులు పుట్టలు ముట్టుఁబాల్ గొట్టలు తొట్టులు కట్ట నాఁగ
వసీమిాఅ నింకఁ గవర్గద్వితీయఖకారము లీపయిఁ గలుగుపేళ్ళు
పుంఖానుపుంఖవిశృంఖలాఖ్యాసంఖరింఖదసంఖ్యాకశృంఖల లన
దార్ఖంజనఖురళీనార్ఖాదలేఖకసర్ఖేలనవిశిఖమూర్ఖు లనఁగ
సఖవిశిఖాశిలీముఖసుఖరవిశాఖఖండదుఃఖనఖతుక్ఖారము లనఁ
ప్రేంఖచ్ఛిలీముఖకంఖాణముఖఖగఖరఖురఖండాఖుఖడ్గము లన
ఖలఖేదఖన్యలూఖలమేఖలాఖగఖాతఖలీనాతిఖట్వము లన

శేఖరవై శాఖిశిఖరసఖిశిఖిశిఖిశిఖండకశతమఖము లనఁగ
ఖాదిరాఖేటకఖర్జూఖసూచిప్రముఖఖచితఖలపూనఖరము లన
తోఁ నింక వర్గచతుర్థఘకారము లై తగు నీపయి నాహ్వాయనములు
ఘంటాఘనాఘనఘ్రాణఘాతుకఘనఘీంకారఘృణిఘోరఘృష్టు లనఁగ
నోఘాఘుఘర్మనిదాఘలంఘనమాఘలఘిమజంఘాలార్ఘ విఘటిక లన
నిర్ఘాతసంఘాతదీర్ఘజంఘామోఘసరఘామఘవమఘిపరిఘము లన
ద్రాఘిష్ఠఘూర్ణితశ్లాఘాప్రఘోషౌఘజఘనప్రఘణమేఘజాంఘిక లన
రాఘవఘస్మరలాఘవానఘపరిఘా*మాఘ్య ఘోణీశఘాసము. లన
అర్ఘ్యనిరాఘాటవైర్ఘ్యదార్వాఘాటఘటనాఘటాసంఘటము లనఁగ
ఘోటకఘంటికాఘోణఘుమంఘుమోద్ఘాటనరఘుఘణాఘణ లనంగఁ
దెలియంగ వర్గద్వితీయథకారము లై రహిఁబొల్చుఁ బై పేరు లింకఁ
బార్థివమన్మథపార్థివావితథార్థి పృథురాట్ప్రమాథిసత్రాథ లనంగఁ
దైర్థికాతిథ్యర్థ్యపార్థపృథుప్రథామంథానమంథరగ్రంథము లనఁ
బ్రీథప్రథమనాథగాథావ్యథాకుథాశ్వత్థామ మిథునకపిత్థము లన
గథ్యామనోరథగ్రంథిచైత్రరథోత్థపాథఃప్రథనరథప్రోథము లనఁ
మిథ్యాపథికతథ్యపథ్యపాంథసమర్థతీర్థనిశీథచతుర్థు లనఁగఁ
బ్రార్థనాసర్వథాపార్థయథాతథాతిథివికత్థననిశీథిను లనఁగ
యూథకంథాక్రోథిపీథీవమథుయూథిపథివరూథిమథప్రమథు లనంగ
నశ్వత్థపృథివికాయస్థావయస్థమస్థసమిదిత్థంభూతసార్థము లన
నస్థిరస్థేమస్థితిస్థగితస్థలసక్థిసుస్థవిరాతితిక్థము లనఁ
బ్రస్థానసంస్థావ్యవస్థామహాస్థాకరస్థసిక్థమిథిలాప్రస్థము లన
వరుసగా నిఁక మీఁద వర్గచతుర్థధకారము ల్దనరును గోరువగను
గంధబంధురసింధుసైంధవసింధురరాధామధురిపువిరాధు లనఁగఁ
గంధరాంధదివాంధగంధబాంధవబంధుసంధానుసంధానసంధు లనఁగ
నంధకపరిపంధిదంధనాద్ధావిధాధూసరశ్రద్ధాతిధూర్తు లనఁగ
యుద్ధసన్నద్ధనిరుద్ధబద్ధాసిద్ధవిద్ధానిరుద్ధప్రసిద్ధు లనఁగఁ
బద్ధతిగోధాసముద్ధతాయుధసుధాపీవధాయోధనవిధము లనఁగ
బుద్ధసమిద్ధసమృద్ధకదధ్వాధ్వధైనుకాబధ్నత్ప్రధానము లన

* పరిఖ యని కవర్గద్వితీయముగా నుండవలయును.

1. సమిత్ = కాష్ఠము. ఇది తవర్గ ద్వితీయాంతము కాదు.

ధైర్యాభిధానమాధుర్యధూళీధూతధృతిపిధానధ్వస్తధృతము లనఁగ
ముగ్ధదుగ్ధస్నిగ్ధదిగ్ధసమాధిధురంధరాంధోధ్వాంతకంధు లనఁగ
విధువిధుధ్వాంతఘాతివిధివిధురవ్యాధియోధైధమానవిరోధము లన
బంధూకసంబంధగంధకసంధ్యవధిప్రతిషేధకధిషణు లనఁగ
వింధ్యాద్రిసౌగంధ్యసంధ్యావల్లీరక్తసంధ్యకసంధ్యాత్యవంధ్యము లన
నిర్ధారణార్ధాంగమర్ధరమర్ధ్రత్వార్ధకస్పర్ధాళుశీర్ధవు లన
వార్ధక్యగీతార్ధమూర్ధన్యవర్ధకీవర్ధితాయోధ్యారివర్ధకు లన
వార్ధశ్రవోవార్ధిమూర్ధగోవర్ధనహార్ధుషికాంతర్ధినిర్ధను లన
ధ్రువధునివ్యాధోవిధుంతుదాంతర్ధానశోధనధృతిధూపసాధము లన
దోర్ధృధాయ్యాస్నిగ్ధదోగ్ధ్రీవధూధవశ్రద్ధాప్రబుద్ధప్రవృద్ధు లనఁగ
స్తబ్ధరోమవిలబ్ధలుబ్ధకప్రారబ్ధలబ్ధాబ్ధిలబ్ధిసంలుబ్ధు లనఁగ
గృధ్రమహీధ్రారిలోధ్రసధ్రీచీనరంధ్రసీరంధ్రపురంధ్రు లనఁగ
నింధనసింధుజలంధరసంబాధవధ్రిసైరంధ్రాంధ్రౌంధ్రవంధ్య లనఁగ
బుధ్నవర్ధ్రఘ్నుధీబ్రధ్నబుధ్నమధురాదధిశతధాసీధునిధు లనంగ
ధూమధావనసాధుధామధర్మధిషణామాధవాభిధమధుమాధవు లన
బోధమేధోపాధిసాధారణవిధాతృమధురమధూళికామధువు లనఁగ
నాధ్మాతవేధోధిసిధ్మలభూధరదేధ్మీయమానసుధేధ్మ లనఁగ
మేధ్యమధ్యధ్యానసాధ్యవధ్యారాధ్యమధ్యమాధ్యాహారబాధ్యము లన
ధారణాధోరణధోరణీధారాళధారాధురీణధూర్ధరు లనఁగ
నధరాధరాధోక్షుబుధవధూధానుష్కధూర్వహధౌరేయ ధుర్య లనఁగ
సాధకనిషధప్రసాధనదుగ్ధనుర్ధారణీవారిధిధరణు లనఁగ
నిధువనధ్వజినీపరిధిబధిరీధ్వజారాధనద్వైధశరధు లనంగ
మాగధసాన్నిధ్యగాధప్రణిధిసముత్సేధావరోధనిషేధము లన
గాధేయవిధిపరివ్యాధమహామధశపథ[1] రాధేయవిశ్లథము లనఁగ
ధన్యధూర్జటివిరోధకృదనురాధాకబంధానుబంధిప్రబంధము లనఁ
బరిధావిసిద్ధార్ధి బహుధాన్యసుసుధిరోద్గారిసాధారణధాతువు లనఁ
గ విరోధినిధనధాతువసుధాధ్యేతవ్యధర్మధర్మాధానధర లన నీక
సౌవిదల్లుఁ డనంగ దౌవారికుఁ డనంగ సౌపిరనృపతినా యకావన మన

1. శపథ=ద్వితీయాంతము.

నిలయు సంస్కృతమున ద్విత్వంబులేని మధ్యవకారనామంబు లవని నింకఁ
గనఁ దెనుంగునను వకారములకు ద్విత్వములు గల్గి కొన్ని పేరులు చెలంగు
ఇవ్వ కవ్వము చివ్వ క్రొవ్వు బువ్వము గవ్వ నివ్వటి ల్షవ్వము గువ్వ లనఁగ
పువ్వు జువ్వలు నవ్వు నెవ్వగ నువ్వులు లవ్వ జువ్వలు మువ్వ లనఁగ నింకఁ
క్రయ్యసాన్నాయ్యనికాయ్యధాయ్యాక్షుయ్యజయ్యసాహాయ్యసంచాయ్యపాయ్య
సయ్యాదిశబ్దాలఁ గియ్యవళ్లు దనర్చు నీకియవళ్లు రా కెసఁగునట్టి
పదములు తగు నింక వైయాసికాత్ష్రీయహైయంగవీననైయాయికు లన
వైయాత్యమనఁగను వైయాకరణులు నైయగ్రోధములు ద్వితీయులు నన రమ
శీయతదీయత్వదీయమదీయాస్మదీయులు నా యుష్మదీయు లనఁగఁ
రమనీయతపనీయగణనీయవంధ్యఘటీయు లనఁగ భవదీయు లనఁగ
ఎంకమీఁద మకారసంకలితహకారములు కొన్ని దనరారుఁ దెలివిడిగను
గనుఁడు జిహ్మజిహ్మగబ్రహ్మజిహ్మగబ్రాహ్మణు లనఁ బరబ్రహ్మ మనఁగ
ఎంక రంహోంహప్రబృంహణసంహితాసంహతిసంహారసింహాసంహ
వనము లన్శబ్దముల్ కనఁగ ననుస్వారయుతహకారమ్ములై యొప్పు నిటులు
ఎంకమీఁద హకారసంకలితవకారము లగుచుఁ గొన్ని రాజిలుచు నుండుఁ
బ్రహ్వగహ్వరకహ్వవిహ్వలాహ్వనాహ్వబహ్వశిబహ్విష్ఠజిహ్వ లనఁగ
ఘహ్యసమూహ్యదండహ్యమానగ్రాహ్యకైతిహ్య లనఁగ వాహ్యళి యనఁగ
సహ్యజాబాహ్యహ్యపవాహ్యగుహ్యకసహ్యనాహ్యలేహ్యము లన వఱలుపదము
లన్నియు నిర్బంధములై కియ్యవళ్లతోఁ గూడుకయుండు నీజాడ నింక
నిర్ణయస్వర్ణదీమర్ణితిగీర్ణాధులనుశబ్దములముంచుఁ ద్రినయన మను
శబ్దమునందు నెసఁగు ద్వితీయనకారములకు ణకారము గలుగ దటుల
నల్లయాచార్యాని యనుశబ్దమునకు లే కర్ణవర్ణావల్ ణకారము లిఁక
ద్రుహిణద్రుతధ్రువద్రుపదత్రుటీద్రుమభ్రూభ్రుకుంసశ్రుతిస్రుక్స్రువములు
క్రూరవిశ్రుతశతద్రుకుద్ధ్రశత్రుకద్రుభ్రూణములు కొమ్ముతోడి క్రార
లింక వట్రువసుడి పొంకమౌ శబ్దాల పేరులు తగుఁ గొన్ని భృంగశృంగ
కృపకృషికృతిభృతినృపసృణిపృథువృత్తిధృతిమృదుదృఢభృగుపృథులవృజిన
విసృమరాసృక్సృతిఘుసృణమసృణగృహాకృత్తిప్రసృతిదృప్తవృద్ధితృప్త
వృక్షావృషభపరివృఢకృత్స్నమృత్స్నతగృధ్నుకృంతనబృసీతృణసృగాల
దృగ్ధలిప్తిఘృణిఘృష్టికృకవాకుమృగవృష్టితృష్ణాదృషత్సృమత్తృష్ణ లనఁగ

నీకమీఁదఁ దెనుఁగునఁ బృథివి యన్పేరొండుఁ గాక కడమ కొమ్ముక్రార లగును గాన నీద్వివిధముల్ కవులు ప్రాసస్థలుల్ తెలిసి పద్యంబుల నిలుప మిగుల నిటుల వెలయుచునుండునౌ నెల్లకృతులఁ, జగతినాచంద్రతారార్క మగుచునిదియు వ్రాయఁ జదివిన వినిన నెవ్వారి కైన, విభవములు గల్గు నీకృప వేంకటేశ.

పంచచామరము. ఘనాఘనాతికాంతికాంతకాంచనాక్షశాసనా
జనాసశాక్షనాచనాక్షశాసనాజపాలకా
ఘనాఘనావనాఘనాఘకాలపాకనాశనా
ఘనాఘనాశనాకపారిఖండనారమాధవా.

—: ఇది త్రిశూలబంధము :—

| | | | | |
|---|---|---|---|---|
| ఘ | | తి | | లకా, ఘనాఘనావ |
| నా | తి | కాం | చనాక్షశాసనా, జపా | రిఖండనారమాధవా. |
| ఘ | | త | | కనాశనా, ఘనా |

ఈపద్యమునకర్థము:—ఘనాఘనాతికాంతికాంత- ఘనాఘన=మేఘుని యొక్క, అతికాంతి=అతిశయమైన కాంతివంటి కాంతిచేతను, కాంతా=ఒప్పెడివాఁడా! కాంచనాక్షశాసనా-కాంచనాక్ష=హిరణ్యాక్షునికి, శాసనా=శిక్షకుఁ డైన వాఁడా! జనాసశాక్ష- జన=జనులవిషయమై, అ=అంతటను, సశ=కాంతితోఁ గూడినటువంటి, అక్ష=కన్నులుగలవాఁడా! నాచనాక్షశాసనాజపాలకా- నా=జ్ఞానప్రధానమైనటువంటి, చ=చంద్రునికిని, న=వినాయకునికిని, అక్షశాసన=జితేంద్రియులకును, అజ=బ్రహ్మకును, పాలకా=పాలకుఁడైనవాఁడా! ఘనాఘనావనా=గజరక్షకుఁడా; ఘనాఘకాల- ఘన=ఘనమైన, అఘ=పాపమునకు, కాల=అంతకుఁడా! పాకనాశనాఘనాఘనాశ- పాక=చిన్నవాండ్రను, నాశనా=కొట్టుటకు, అ=హేతువైన, ఘనాఘన=ఘాతుకులను, అశ=హరించువాఁడా! నాకపారిఖండనా- నాకపారి=రాక్షసులను, ఖండనా=ఖండించెడివాఁడా! రమాధవా=ఓలక్ష్మీధవుఁడా!

ఇందులకు నానార్థరత్నమాలికానిఘంటుప్రయోగములు.

సః పుంస్యమాసుతే వాయౌ దేహే కాంతే తు సాస్త్రియామ్.
చ స్తురుష్కే స్వరేచాపే[1] చకోరే చంద్రమస్యపి.

1. చాపే- అనుటకు చోరే అని కలదు.

స్త్రీయాం దేవపూజాయాం శక్తౌ శోభావరేణ్యయోః శంపేవిత్తే భాకే యు
గాగ్రయోః.
హారంబే నః పుమాన్ నాస్త్రీ నాభా(సం)సుజ్ఞానవాద్యయోః.
కాగో బ్రహ్మవిష్ణ్వీశకమఠేష్వంగశారణే
గారవేన్తః పురే హేంతౌ భూమనోంభ్రూవు మేబ్జయోః.
క్రఘాతుకమత్తేభవర్షుకాబ్దఘనాఘనాః. (ఘనాఘనస్త్రిష్వద్రే), వర్షుకమేఘే ఘాతుకమత్తేభే) అని ముద్రితప్రతి.

---

ద్యము. ఇది శ్రీమత్పెరుంబూదూరియతిరాజాచార్యవర్యకరుణాకటాక్షసంప్రాప్తాంధ్రకవితాసామ్రాజ్యధురంధర నీతియుగంధర నందవరకులకలశజలధిపూర్ణిమాచంద్ర సత్యహరిశ్చంద్ర వాసిష్ఠగోత్ర ప్రశస్తాశ్వలాయనసూత్ర కార్యఖడ్గప్రవీణ కామినీజనపంచబాణ కర్ణాటతుండీరచోళపాండ్యమండలప్రముఖాఖిలమహీమండలాఖండలదత్తమత్తసింధురసైంధవాందోళికాచి రత్నరత్నకాంచనాంబరాదివస్తుప్రశస్తమందిర నిరంతరవసదిందిర సకలకళావిచక్షణ నిఖిలశుభలక్షణలక్షణకవి వేంకటపత్యమాత్యాభిధానాస్మద్వరవిరచితంబును మంగమాంబాసమేతగణపవరాప్పయమంత్రిమణివిఖ్యాతమజ్జనకరూపాలమేల్లంగానాథతిరువేంగళనాథాంకితంబును నగు సర్వలక్షణశిరోమణి యను మహాకావ్యంబునందలియాంధ్రకౌముదియందు నాంధ్రోద్భవకారణంబును బంచవిధాంధ్రభాషాస్వరూపంబును సంజ్ఞాప్రకరణంబును నజంతసంధినిరూపణంబును హలంతసంధిప్రచారంబును విభక్తినిర్ణయంబును నవ్యయపద్ధతియును స్త్రీప్రత్యయకథనంబును కారకగ్రథనంబును సమాసభేదంబును తద్ధితపదనిష్పత్తియు సుప్తిజంతవాచకవిన్యాసంబును గృదంతప్రత్యయరీతిభావార్థప్రతిపాదనంబును వికల్పజత్వాదేశవిధంబును సామాన్యవిశేషసూచకంబును శకారసకారభేదనిశ్చయంబును ఖఘుధథవర్ణసరణియును వకారయకారద్విత్వశబ్దమార్గంబును సంయుక్తహాకారశబ్దభేదప్రకటనంబును రేఫఋకారవివరణంబును గలయది తృతీయోల్లాసము.

---